జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 149 | హైదరాబాద్, ఆగస్టు 12 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# గ్రూప్-2పై కింకర్తవ్యం


## అడ్వాంటేజ్ తీసుకున్న విపక్షాలు

రద్దు చేస్తే ఎన్నికల తర్వాతే నిర్వహణ

వాయిదా వేయకుంటే నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత

వరుస ఆందోళనలతో సర్కారు ఉక్కిరి బిక్కిరి

హైకోర్టు నిర్ణయాన్నే సర్కారు ఫాలో అవుతుందా..?




**ప్రజాపాలన ప్రతినిధి:**

గ్రూప్ -2 పరీక్ష నిర్వహణ గందరగోళం లో పడింది. మూడు నెలల పాటు వాయిదా వేయాలని కోరుతూ నిన్న టీఎస్పీఎస్సీ గ్రూప్ -2 అభ్యర్థులు ఓయూ జేఏసీ, ఎస్ యూఐ ఆధ్వర్యంలో కమిషన్ కార్యాలయాన్ని ముట్టడించిన విషయం తెలిసిందే. ఐదుగురు ప్రతినిధులతో కమిషన్ అధికారులు చర్చలు జరిపారు. రెండు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తామని ప్రకటించారు. అంతలోనే గ్రూప్ 2 వాయిదా పడిందనే మెసేజ్ లు వాట్సాప్ గ్రూపుల్లో హల్ చల్ చేశాయి. దీనిపై కమిషన్ క్లారిటీ ఇచ్చింది. తాము గ్రూప్ 2 వాయిదా వేయలేదని రెండు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపింది. దీంతో భారీ

02

## మూక దాడికి పాల్పడినా... మైనర్‌పై అత్యాచారం చేసినా...

# ఇక మరణశిక్షే..

## నేర చట్టాల్లో కేంద్రం సంచలన మార్పులు



న్యూ ఢిల్లీ: బ్రిటీష్ కాలం నాటి భారతీయ నేర చట్టాల్లో సమూల మార్పులకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత--2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత--2023, ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఏ) స్థానంలో భారతీ సాక్ష్య --2023ను తీసుకురానుంది. శుక్రవారం ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి ఈ బిల్లులను పంపిస్తామని చెప్పారు.

"దేశద్రోహ చట్టం రద్దు అయింది. దేశద్రోహం అనే పదం ప్రతిపాదిత చట్టంలో లేదు. భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు హాని కలిగించే చర్యలపై శిక్షించేందుకు సంబంధించి సెక్షన్ 150ని తీసుకొచ్చాం" అని అమిత్ షా చెప్పారు.

"ఎవరైనా సరే.. ఉద్దేశపూర్వకంగా మాటల ద్వారా కానీ, రాతల ద్వారా కానీ, ప్రత్యక్షంగా కానీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా కానీ, ఆర్థిక మార్గాలను ఉపయోగించడం ద్వారా కానీ, ఇంకే విధంగానైనా సరే.. వేర్పాటువాద చర్యలు లేదా సాయుధ తిరుగుబాటు చర్యలు లేదా విధ్వంసక కార్యకలాపాలను ప్రోత్సహించడం, భారతదేశ సార్వభౌమాధికారం లేదా ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు దిగితే.. జీవిత ఖైదు, లేదా ఏడేళ్ల జైలు శిక్ష, దాంతోపాటు జరిమానా కూడా విధిస్తారు" అని సెక్షన్ 150లో పేర్కొన్నారు.

మూక దాడి (మాబ్ లించింగ్) కేసుల్లో నేరస్థులుగా తేలితే ఉరి శిక్ష విధించాలనే నిబంధనను కూడా కేంద్రం ప్రవేశపెడుతుందని షా చెప్పారు.

ఇదే సమయంలో సామూహిక అత్యాచారానికి పాల్పడితే.. 20 ఏళ్ల జైలు నుంచి జీవిత ఖైదు దాకా, మైనర్‌పై అత్యాచారం చేస్తే ఉరిశిక్ష విధించేలా నిబంధనలను పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

"ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ చట్టాన్ని రద్దు చేస్తాం. అవి బ్రిటీష్ కాలం నాటివి. బ్రిటీషర్ల పాలనను రక్షించుకునేందుకు, బలోపేతం చేసుకునేందుకు ఉద్దేశించినవి. వాటి స్థానంలో తీసుకొచ్చే కొత్త చట్టాలు.. భారత పౌరుల హక్కులను పరిరక్షిస్తాయి" అని అమిత్ షా వివరించారు. "శిక్షలు వేయడం కాదు.. న్యాయం అందించడం కొత్త చట్టాల లక్ష్యం. నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే శిక్షలు విధిస్తారు'' అని చెప్పుకొచ్చారు.

## మణిపూర్ మండుతుంటే..

# ప్రధాని జోకులా?: రాహుల్ గాంధీ

### రెండు గంటల ప్రసంగంలో మణిపూర్ గురించి కేవలం రెండు నిమిషాలేనా?



న్యూఢిల్లీ బ్యూరో:నెలల తరబడి మణిపూర్ మండుతుంటే ఈ అంశంపై చర్చకు సమాధానమిచ్చే సందర్భంలో ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ప్రధాని హోదాకు ఇది తగదన్నారు. శుక్రవారం నాడిక్కడ ఏఐసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మణిపూర్‌లో భరత మాతను ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలే హత్య చేశారన్న తన వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు. "పార్లమెంటులో ప్రధానమంత్రి 2 13 గంటల సేపు ఇచ్చిన సమాధానంలో . మణిపూర్‌పై రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడారు. **(మిగతా 2లో..)**

# ఎన్నికల్లో గెలవడం.. యూపీఎస్సీ పోటీ పరీక్షల కన్నా కఠినం: కేటీఆర్



మొహాలీ : రాజకీయ నాయకత్వానికి విజన్ ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుంది అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను అతి తక్కువ సమయంలో సాధించిన రాష్ట్రం తెలంగాణ. ప్రపంచంలోనే ఉత్పత్తి అయ్యే వ్యాక్సిన్లలో 50 శాతం త్వరలో తెలంగాణ ఉత్పత్తి చేయబోతుంది అని కేటీఆర్ తెలిపారు. పంజాబ్‌లోని మొహాలీ ఐఎస్‌బీ క్యాంపస్‌లో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ పాలసీ కోర్సు ప్రారంభ సమావేశానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.నేటి పరిస్థితుల్లో రాజకీయాలు సవాల్‌తో కూడుకున్నవి అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనకు వినూత్న ఆలోచనలు, పాలసీలు అత్యవసరం. పాలకుడికి విజన్ ఉంటే ప్రభుత్వ యంత్రాంగం గొప్పగా పని చేస్తుంది. మౌలిక వసతులపై పెట్టే ప్రతి పైసా పెట్టుబడి భవిష్యత్‌కు భరోసా ఇచ్చేదే. ప్రపంచ దేశాలు రుణాలను భవిష్యత్‌పై పెట్టుబడిగా చూస్తున్నాయి. భారత్‌లో మాత్రం రుణాల విషయంలో అపోహలున్నాయి. రాష్ట్రాల్లో ఆదర్శ విధానాలను నేర్చుకునేందుకు కేంద్రం చొరవ చూపాలి. శాంతి భద్రతలను కాపాడడం భవిష్యత్‌లో అన్ని ప్రభుత్వాలకు సవాల్ అని కేటీఆర్ అన్నారు.రాజకీయాలను వృత్తిగా ఎంచుకునే అంశం ఎంతో సవాళ్లతో కూడుకుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ధరణిని దారిలో పెట్టే చర్యలు..

## మెజార్టీ సమస్యలకు పరిష్కారం!



హైదరాబాద్, : భూ యాజమాన్య హక్కులకు ఆమడ దూరంలో నిల్చిన రైతులకు ఉపశమనం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. 40 రకాల సమస్యల పరిష్కారంలో తప్పుల సవరణకు మాడ్యూల్ తెరపైకి రావడంతో సుదీర్ఘంగా వేచిచూస్తున్న 5లక్షల మంది రైతుల భూ హక్కుల కల నెరవేరనుంది. వారికి పాస్ పుస్తకాలు, ప్రభుత్వ సాయం దిశగా కొంత కార్యాచరణ జరగాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పాస్ పుస్తకాల్లో తప్పులు, సర్వే నెంబర్ల నమోదులో ఇబ్బందులు, ఖాతా నెంబర్లు లేని భూములు, నిషేధిత జాబితా, నాలా భూమిగా నమోదు, ఎసైన్డ్, ఇనాం భూముల హక్కులు, సాగులో ఉన్నా సాగేతర భూమిగా నమోదు, మైనర్ల ఫోటోలు పాస్ పుస్తకాలపై ముద్రించడం. మ్యుటేషన్‌కు ముందు యజమాని మరణిస్తే సమస్యలు, వారసత్వ బదలీలు, ధరణికి ముర్దు రద్దయిన రిజిస్ట్రేషన్ స్లాట్లకు సర్వే సంఖ్య కాకుండా విస్తర్ణం ఆధారంగా అవకాశం వంటి అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ధరణి రాకముందు ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ జరిగినా మ్యుటేషన్ అడ్డుకునే అధికారం తహశీల్దార్‌కు ఉండేది. ధరణి వచ్చాక రికార్డులు సక్రమంగా ఉంటే తిరస్కరించేందుకు వీలు లేకుండా పోయింది. మ్యుటేషన్‌కు గ్రామాల్లో నోటీస్ ఇచ్చి అభ్యంతరాలు కోరే అధికారం లేకుండా పోయింది. సక్సేషన్‌కు దరఖాస్తులు వస్తే ఆర్ఐ గ్రామాలకు వెళ్లి సంబంధిత రైతు సంతానంపై ఆరా తీసే అవకాశం లేదు. కుటుంబ అఫిడవిట్‌ను ప్రామాణికంగా ధరణిలో తీసుకుంటున్నారు. వారసత్వ భూములను కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా అమ్ముకునే వీలు గతంలో లేదు. ధరణి వచ్చాక ఎవరిపేరు మీద ఉంటే వారు అమ్ముకునే స్వేచ్ఛ అమలులోకి వచ్చింది. రికార్డుల్లోకి ఎక్కని రైతులకు మార్గం లేకుండా పోయింది. అసైన్డ్ చట్టం ప్రకారం అసైనీలు చనిపోతే ఆ భూములను వారసుల పేర్లమీద మార్చాలి. కానీ అది జరగడంలేదు. డిజిటల్ సిగ్నేచర్ కాని, పాస్ పుస్తకాలు జారీ కాని భూములపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఇలా 11 లక్షల ఎకరాల భూములకు హక్కులులేవని పాస్ పుస్తకాలు నిరాకరించిన హక్కుల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది.ఇంకా మరో 3.5లక్షల మందికి **(మిగతా 2లో..)**

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523

మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV NEWS IS RIGHT

## మాల సంఘం ఆధ్వర్యంలో గద్దర్ కి ఘన నివాళులు



తిమ్మాపూర్ ఆగస్టు 11 ప్రజా పాలన రిపోర్టర్: తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపెల్లి గ్రామంలో మాల సంఘం భవనంలో శుక్రవారం గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య మాట్లాడుతూ ప్రజా నాయకుడు, విప్లవకారుడు, తెలంగాణ ఉద్యమ ముద్దుబిడ్డ, రచయిత గద్దర్ అస్తమయం తీరని లోటని, తెలంగాణ కొరకు ఆయన ఎన్నో పోరాటాలు చేశారని, హైదరాబాద్ నడి బొడ్డులో ఆయన స్మృతికి చిహ్నంగా గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నెంపెల్లి గ్రామ మాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్రాక్ స్పోర్ట్ష్ సేవలు వినియోగించుకోవాలి: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్న శంకర్ రెడ్డి



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: నేటి యువత స్వయం ఉపాధి పొందుతూ క్రీడా రంగంలో సేవలు అందిస్తుండటం అభినందనీయమని క్రీడాభిమానులు ఫాస్ట్రాక్ స్పోర్ట్ష్ సేవలు వినియోగించుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్న శంకర్ రెడ్డి చెప్పారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా పియన్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఫాస్ట్రాక్ స్పోర్ట్ష్ స్టేడియం ను పొన్న శంకర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు రంగంలో ఆధునిక వసతులు కల్పిస్తూ ఏర్పాటు చేసిన స్టేడియంలకు పట్టణాల్లో మంచి ఆదరణ లభిస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్రాక్ స్పోర్ట్ష్ స్టేడియం నిర్వాహకులు పి సృజన్ రెడ్డి, ఆర్ కళ్యాణ్ గౌడ్, పి అభినాష్ రెడ్డి, క్రీడాకారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని మానవహారం


### సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు11 (ప్రజాపాలన,ప్రతినిధి): వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎంపీహెచ్ఏ (యఫ్) సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి, సమస్యలు పరిష్కరించాలని అన్నారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట అంతరాష్ట్ర రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, దివాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్,లు పాల్గొని మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎం ల పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసే వరకు మీ ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపీహెచ్ఓ(ఎఫ్) పోస్టుల భర్తీ కోసం ఫిబ్రవరిలో జారీ చేసిందని,1520 పోస్టులు భర్తీ చేయబోతుందని, ఈ రిక్రూట్మెంట్ కోసం పరీక్ష నిర్వహించి సెలెక్ట్ చేయబోతున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా సిఐటియు వ్యతిరేకిస్తుందన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు కూడా పరీక్ష రాసి మెరిట్ వస్తే సెలక్షన్ అయ్యే పరిస్థితి ఉంటుందన్నారు. సర్వీస్కు 20 మార్కులు వెయిటేజి ఇచ్చిన ప్రయోజనం ఉండదన్నారు. గతంలో సెకండ్ ఏఎన్ఎం గా డీఎస్సీ ద్వారా రూల్స్ ఆఫ్ రిజర్వేషన్స్ రోస్టర్ మెరిట్ ప్రకారం ఎంపికై విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. మళ్లీ పరీక్ష రాయమనడం భావ్యం కాదని సిఐటియు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది. ఇప్పటికైనా చాలామందికి వయస్సు పై పడిందని, కాబట్టి వీరికి మళ్ళీ పోస్టులలో సీనియార్టీ ప్రకారం రెగ్యులర్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి, విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, జీతభత్యాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్ఎం లతో సమ్మెకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ, పిడుగు శంకర్, ఆత్మకూరి చిరంజీవి, పుణ్యవతి, భాగ్య,ప్రమీల, పద్మ కవిత, భూదేవితదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 11 (ప్రజాపాలన, ప్రతినిధి) :ప్రభుత్వ ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కుల తో కలిసి 13 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సర్వీసు క్రమబద్ధీకరణ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసు క్రమబద్ధీకరణ కొరకు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఎస్. పి.,జిల్లా అటవీ అధికారులతో నియమించిన పెర్ఫార్మన్స్ కమిటీ జిల్లాలోని గ్రామపంచాయతీలలో పర్యటించి కార్యదర్శుల పనితీరు, గ్రామాలలో కల్పించిన మౌలిక వసతులపై పరిశీలించి 70 శాతం మార్కులు వచ్చిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసు క్రమబద్ధీకరణకు సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు.

# గ్రూప్- 2పై కింకర్తవ్యం

(మొదటి పేజీ తరువాయి)



సంఖ్యలో టీఎస్పీఎస్సీ ఆఫీసుకు వచ్చిన అభ్యర్థులు సాయంత్రం వరకు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. నిర్ణయం వెల్లడిస్తేనే ఇక్కడి నుంచి కదులుతామని పేర్కొన్నారు. ఒకే నెలలో మూడు గురుకుల, జేఎల్, గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిస్తున్నారని, సిలబస్ కూడా మూడింటికి వేర్వేరుగా ఉన్నదని, పరీక్షను మూడు నెలల పాటు వాయిదా వేయాలని కోరారు. కమిషన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వం నిర్ణయం ప్రకటించలేదు. భారీ సంఖ్యలో విద్యార్థులు తరలిరావడంతో వారికి సంఘీభావంగా టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం, పీసీసీ నాయకుడు అద్దంకి దయాకర్, ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తదితరులు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి విద్యార్థులకు అండగా నిలబడ్డారు. మరో వైపు ట్విట్టర్ వేదికగా రేవంత్ రెడ్డి స్పందించారు. విద్యార్థుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై బీజేవైఎం ఇవాళ జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తోంది. దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు గ్రూప్ -2ను యథాతథంగా నిర్వహించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు వాయిదా వేస్తే మళ్లీ అసెంబ్లీ ఎన్నికల తర్వాతే నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనే వాదన కూడా ఉంది. సున్నితంగా మారిన ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకున్న ఇబ్బందులు తప్పవని సర్కారు భావిస్తోంది. ఏం చేయాలో అర్థం కాక మీన మేషాలు లెక్కిస్తుండటం గమనార్హం. దీనిపై నిన్న కొందరు అభ్యర్థులు హైకోర్ట్ ను ఆశ్రయించారు. పరీక్షను వాయిదా వేయాలని కోరారు. ఇవాళ మధ్యాహ్నం తర్వాత ఈ అంశంపై హైకోర్టు విచారణ చేపట్టే అవకాశం ఉంది. రాజకీయ రంగు పులుముకొని, సున్నితంగా మారిన ఈ అంశంలో హైకోర్టు ఆదేశాన్ని పాటిస్తుందా.. కోర్టు తీర్పు వచ్చే లోపు కమిషన్ పాలకమండలి నిర్ణయం ప్రకటిస్తుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది.

**కాసేపట్లో టీఎస్పీఎస్సీ పాలకమండలి సమావేశం**

గ్రూప్ 2 వాయిదాపై చర్చించేందుకు టీఎస్పీఎస్సీ పాలక మండలి ఇవాళ సమావేశం కానుంది. నిన్నిటి ఆందోళన ప్రభావం ఈ రోజు కూడా ఉండవచ్చని భావిస్తున్న ప్రభుత్వం టీఎస్పీఎస్సీ కార్యాలయం వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేసింది. రెండు మెయిన్ గేట్ల వద్ద ప్రత్యేక తనిఖీ టీములను ఏర్పాటు చేసింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోనికి పంపడం లేదు. ఉద్యోగులు ఐడీ కార్డు చూపించే లోనికి వెళ్తున్నారు. కమిషన్ ఆఫీసు పక్కనే ఉన్న బస్ స్టాప్ లో ఎవరినీ ఎక్కువ సేపు కూర్చోనివ్వడం లేదు.

## సాంకేతికతలు క్లిష్టమైన సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి

(మొదటి పేజీ తరువాయి)




హైదరాబాద్ : తీగల కృష్ణ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో డిస్రప్టివ్ టెక్నాలజీస్పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్లోని డీన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ అతుల్ నేగి మాట్లాడుతూ, పరిశ్రమలను పునర్నిర్మించే, నిబంధనలను సవాలు చేస్తూ, ఒకప్పుడు సైన్స్ ఫిక్షన్గా ఉన్న భవిష్యత్తు వైపు మానవాళిని ముందుకు నడిపించే విఘాతం కలిగించే సాంకేతికతలతో నడిచే పరివర్తన యుగంలో మనం ఈరోజు నిలబడి ఉన్నాము. ఈ సాంకేతికతలు మన సుస్థిర అభివృద్ధి లక్షాలను, జీవన శైలి విధానాన్ని మార్చడం మాత్రమే కాదుబీ అవి మన అస్తిత్వ స్వరూపాన్నే విప్లవాత్మకంగా మారుస్తున్నాయి. పరిశోధకులు, విద్యావేత్తలు అంతరాయం కలిగించే సాంకేతికతల రంగాన్ని పరిశోధించాలి వారు కలిగి ఉన్న అద్భుతమైన సామర్థ్యాన్ని అన్వేషించాలి. యంత్రాలు మన భావోద్వేగాలను అర్థం చేసుకునే ప్రతిస్పందించే ప్రపంచాన్ని ఊహించండి, అక్కడ వ్యాధులు గుర్తించబడటానికి లక్షణాలు కనిపించక ముందు చికిత్స పొందుతాయి కార్బన్ పాదముద్రను వదలకుండా శక్తిని స్థిరంగా ఉపయోగించుకునే ప్రపంచాన్ని ఊహించండి. కాన్ఫరెన్స్లో ప్రొఫెసర్ సి. ఆర్.రావు మాట్లాడుతూ, మన డిజిటల్ యుగానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అపూర్వమైన వేగంతో అభివృద్ధి చెందుతోంది. ఇది ఇకపై అల్గారిథమ్ల గురించి మాత్రమే కాదుబీ ఇది యంత్రాలు సందర్భాన్ని అర్థం చేసుకోవడం, డేటా నుండి నేర్చుకోవడం నిర్ణయాలు తీసుకోవడం.డాక్టర్ అనితారెడ్డి, %గ్గా% చైర్పర్సన్ రంగారెడ్డి జిల్లా, సదస్సులో మాట్లాడుతూ, హార్డ్వేర్ పరిమాణం మరియు ధర తగ్గడం వల్ల ఇది భారీ సమాంతరతకు దారితీస్తుందని, మన రోడ్లపై నావిగేట్ చేసే స్వయంప్రతిపత్త వాహనాల నుంచి ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ వ్యక్తిగత సిఫార్సుల వరకు, ఏఐ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఒకప్పుడు అనూహ్యమైన సామర్థ్యాలు మరియు అంతర్దృష్టులు. జీవశాస్త్రం మరియు సాంకేతికత కలయిక కొత్త అద్భుతాలకు జన్మనిస్తోంది. %జ=×ర్రా=–ఝం%9 వంటి జన్యు సవరణ సాధనాలు వ్యక్తిగతీకరించిన ఔషధం యొక్క యుగాన్ని తెలియజేస్తున్నాయి, ఇక్కడ చికిత్సలు వ్యక్తి యొక్క ప్రత్యేకమైన జన్యు అలంకరణకు అనుగుణంగా ఉంటాయి. శతాబ్దాలుగా మానవాళిని పీడిస్తున్న వ్యాధులను నిర్మూలించే సామర్థ్యంతో, జీవితపు స్క్రిప్ట్ను తిరిగి వ్రాయడానికి ఈ సాంకేతికలు ఉపయోగపడతాయి. టాటా కన్సల్టెన్సీచీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాలా పెద్దిగారి – డిజిటల్ ప్రపంచం తన సరిహద్దులను విస్తరిస్తోంది. బ్లాక్ చెయిన్, ఒకప్పుడు ప్రధానంగా క్రిప్టో కరెన్సీలకు ప్రసిద్ధి చెందింది, ఇప్పుడు నమ్మకం పారదర్శకతకు ఉత్ప్రేరకం. ఇది సరఫరా గొలుసులను మారుస్తుంది, ఆర్థిక వ్యవస్థలను మారుస్తుంది వారి డిజిటల్ గుర్తింపులను నియంత్రించడానికి వ్యక్తులను శక్తివంతం చేస్తుంది. ఈ సాంకేతికత పరిశ్రమలను ప్రజాస్వామ్యీకరించే శక్తిని కలిగి ఉంది, అందరికీ టేబుల్ వద్ద సీటు ఇస్తుంది.కానీ ఇది కోడ్అల్గోరిథంలు గురించి మాత్రమే కాదు. క్వాంటం కంప్యూటింగ్ అనేది గణన యొక్క రూల్ బుక్ను తిరిగి వ్రాయడం. శతాబ్దాలుగా క్లాసికల్ కంప్యూటర్లను స్టంప్ చేసిన సమస్యలను పరిష్కరించగల సామర్థ్యంతో, క్వాంటం కంప్యూటర్లు మన విశ్వంలోని రహస్యాలను అన్లాక్ చేయడానికి, క్రిప్టోగ్రఫీలో విప్లవాత్మక మార్పులు చేయడానికి మరియు డ్రగ్ డిస్కవరీ వేగవంతం చేయడానికి ఉపకరిస్తాయి. ఫారిన్ డెలిగేట్ డాక్టర్ జాసన్ ఎమ్ స్పియర్స్, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ లాస్ ఏంజిల్స్ – మానవులు లీనమయ్యే అనుభవాల కొత్త యుగంలోకి ప్రవేశిస్తున్నాము. ఆగ్మెంటెడ్ వర్చువల్ రియాలిటీ మనల్ని కొత్త రంగాలకు రవాణా చేస్తున్నాయి, దూరం యొక్క అడ్డంకులను ఛేదించే వర్చువల్ క్లాస్రూమ్ల నుండి డిజైన్ సిమ్యులేషన్ల వరకు అవి నిర్మించబడక ముందే ఆలోచనలను పరీక్షించేలా చేస్తుంది. భౌతిక ప్రపంచంతో మన సంబంధం కూడా మారుతోంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ద్వారా ఆధారితమైన స్మార్ట్ సిటీలు నిజ రూపందాల్చాయి . తయారీ ప్రపంచం 3డి ప్రింటింగ్ను స్వీకరిస్తోంది, అసమానమైన అనుకూలీకరణ మరియు సామర్థ్యాన్ని తీసుకువస్తోంది. పునరుత్పాదక ఇంధన సాంకేతికతలు శిలాజ ఇంధనాల యుగాన్ని వదిలి మన భవిష్యత్తుకు ఇంధనం అందించేందుకు సూర్యుడు గాలి శక్తిని ఉపయోగించుకుంటున్నాయి. నేటి విఘాతం కలిగించే సాంకేతికతలు కేవలం ఆవిష్కరణల గురించి మాత్రమే కాదు–అవి సాధికారత, చేరిక పురోగతికి సంబంధించినవి. అయితే, ఈ ఎత్తులతో బాధ్యతలు వస్తాయి. ఈ విఘాతం కలిగించే సాంకేతికతలను అద్భుతంగా, ఆశావాదంతో మరియు జాగ్రత్తతో ఆదరిద్దాం. మరింత మంచి కోసం వారి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, ప్రకాశవంతమైన, మరింత సమానమైన మరియు మరింత స్థిరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేయడానికి మనం కలిసి పని చేద్దాం.టీకేఆర్ సొసైటీ సెక్రటరీ డాక్టర్ హరినాథ్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ కె.వెంకట మురళీమోహన్, ప్రిన్సిపల్ టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అకడమిక్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్ల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. డిస్రప్టివ్ టెక్నాలజీస్లో జరిగిన పరిణామాలను కన్వీనర్ డాక్టర్ ఎం.సురేష్ బాబు వివరించగా, ప్రిన్సిపల్ టికెఆర్సిఇటి ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రవిశంకర్, ప్రిన్సిపల్ టికెఆర్ ఫార్మసీ, డిపార్ట్మెంట్ హెడ్, సిబ్బంది మరియు దేశవ్యాప్తంగా 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధాని జోకులా?: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని, అక్కడి మహిళలను ప్రధాని "ఎగతాళి" చేశారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసిరారు. ఇది ఆయనకు తగదు" అని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారని, మంటలను చల్చార్చే ప్రయత్నం చేయలేదని ధ్వజమెత్తారు. మణిపూర్ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బిజెపి తనను విమర్శించిందని అన్నారు. మొదటిసారిగా, భరత మాత అనే పదాన్ని పార్లమెంట్ నుండి బహిష్కరించారు. ఇది దేశాన్ని అవమానించడమే. నేను చెప్పింది తప్పా? ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా, ఆప్యాయతతో జీవించే భారతదేశ ఆలోచన అయిన భరత మాత మణిపూర్లో హత్యకు గురైంది, ఇది వాస్తవం" అని రాహుల్ గాంధీ అన్నారు. తాను గత 19 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. అన్ని రాష్ట్రాలకు వెళ్లాను. కానీ మణిపూర్లో చూసిన వాటిని ఎక్కడా చూడలేదన్నారు. మెయితీ ప్రాంతానికి మేము వెళ్లినప్పుడు, మా భద్రతావలయంలో కుకీ తెగకు చెందినవారు ఎవరూ లేకుండా చూడాలని చెప్పారని, కుకీ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ నాయకుడు చెప్పారు. మణిపూర్ను కుకీ, మెయితీగా విభజించారు. మణిపూర్ ఓ రాష్ట్రంగా ఉనికిలో లేదు. ఇదే తాను పార్లమెంట్లో చెప్పానని రాహుల్ అన్నారు. మీడియాను వారు (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారు. రాజ్యసభ, లోక్సభ టివిని కూడా వారే నియంత్రిస్తున్నారని అన్నారు. భరతమాతపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ తాను ఉంటానని రాహుల్ చెప్పారు.

## ధరణిని దారిలో పెట్టే చర్యలు..

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్ పాస్ పుస్తకాల జారీతోపాటు 2.5లక్షల మంది రైతులకు చెందిన రికార్డుల తప్పుల సరిజేత దిశగా యోచిస్తోంది. ధరణిలో సమస్యల పరిష్కారం దిశగా సబ్ కమిటీ కీలక నివేదికను సిద్దం చేసింది. పలు అంశాలతో కూడిన సిఫార్సులను సిద్ధం చేసి 34 రకాల సమస్యలకు పరిష్కారమార్గాలుగా కీలక ప్రతిపాదనలు రూపొందించింది. ఈ నేపథ్యంలో టీఎం 33 మ్యాడ్యూల్ను అందుబాటులోకి తెచ్చారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ నోటీసుల జారీ పురోగతిలో ఉంది. ప్రధానంగా పేరులో మార్పులు, చేర్పులు, విస్తీర్ణంలో మార్పులు, సర్వే నెంబర్ తొలగింపు, ఎన్వోసి, ఓఆర్సీ, 38ఈ, 13బి, సర్వే నెంబర్ను భిన్నమైన ఖాతాలకు మళ్లించడం, అసైన్డ్ భూములను పట్టాభూములుగా రికార్డుల మార్పు, ల్యాండ్ నేచర్, ల్యాండ్ టైప్ మార్చడం, మిస్సింగ్ నెంబర్, కొత్త సర్వే నెంబర్ను సృష్టించడం, కొత్త ఖాతా సృష్టి, లావాదేవి నిలుపుదల, ఖాతాల విలీనం వంటి వాటిపై స్పష్టత రావడంతో మెజారిటీ సమస్యలు పరిష్కారమవుతున్నాయి. ఇంకా కొన్ని%ణా% భూసేకరణలో భాగంగా ప్రభుత్వం సేకరించిన భూముల సర్వే నెంబర్లలోని మొత్తం పట్టా భూములను నిషేదిత జాబితాలో చేర్చడం, కోర్టు కేసులు, ఇతర వివాదాలున్న సర్వే నెంబర్లను ఈ జాబితాలో ఉంచడం, వివిధ కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోర్టల్లో కొన్ని సర్వే నెంబర్లలోని భూములు నమోదు కాలేదు. ఈ మిస్సింగ్ డేటాను సేత్వార్, ఖాస్రా పహాణీలో ఉన్న విస్తీర్ణం కంటే తక్కువగా ఉండే వాటి నమోదుకు అవకాశం కల్పించి ఆయా రైతులు రైతుబంధు, రైతు భీమా పథకాలకు అర్హులుగా మార్చాలని ప్రయత్నిస్తోంది. నాలా మార్పిడితో రైతులు ప్రభుత్వ పథకాలకు దూరమవుతారని, ఈ భూములను అమ్ముకునేందుకు, బ్యాంకులలో తనఖా పెట్టేందుకు అవకాశం లేకుండా పోయింది. వ్యవసాయేతర భూమిగా నమోదైన వ్యవసాయ భూమిని భూమి వర్గీకరణ మార్పుకు అవకాశం కల్పించి రైతులకు పాస్ పుస్తకాల అందజేత వంటి పరిష్కారాలను యోచిస్తున్నారు. గజాలలో ఉన్న భూములకు కూడా మ్యుటేషన్ అవకాశం కల్పించాలని, ప్రభుత్వ అసైన్డ్ భూముల విషయంలో అమ్మకాలు, కొనుగోలు మినహా మిగతా వ్యవహారాలకు అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదనంగా డిజిటల్ సంతకాలు, తప్పుల సవరణలకు అవకాశం కల్పించాలని కూడా సిఫార్సులు చేయనున్నారు. నిషేదిత భూముల జాబితాను సబ్ డివిజన్ నెంబర్ల ఆధారంగా తిరిగి నమోదు చేయాలని, సంబంధంలేని మిగతా భూములను జాబితానుండి తొలగించనున్నారు. స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీతో క్రయవిక్రయదారులకు అవకాశం ఇచ్చే దిశగా యోచిస్తున్నారు. సర్వే నెంబర్ విస్తీర్ణంలో మార్పులకు, ఆధార్కు బదులుగా సంస్థ పాన్ కార్డుతో రిజిస్ట్రేషన్లకు అవకాశం పరిశీలిస్తున్నారు. తిరస్కరించిన మ్యుటేషన్ దరఖాస్తులకు మళ్లి దరఖాస్తు

# నమస్తే ఉప్పల్ మీ కోసం మీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి 23వ రోజు పాదయాత్ర





మేడిపల్లి, ఆగస్టు11 (ప్రజాపాలన ప్రతినిధి): నమస్తే ఉప్పల్ మీ కోసం మీ ఎమ్మెల్యే పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 23వ రోజు హాబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, కామాక్షి పురం, గుడిసె హొటల్, వాసవి నగర్, రాంరెడ్డి నగర్ కాలనీ ,బస్తీలలో ప్రాంతలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ బేతి స్వప్న రెడ్డితో కలిసి హబ్సిగూడ డివిజన్లో ఉత్సాహంగా జోరుగా హుషారుగా కొనసాగిన నమస్తే ఉప్పల్ ఎమ్మెల్యే పాదయాత్ర జనంలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికి అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. బస్తీ, కాలనీల్లో జరిగిన పాదయాత్రకు స్థానికులు స్పందించిన తీరుతో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ఇంటి ఇంటికి తిరుగుతూ సమస్యలు మరియు వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈరోజు పాదయాత్రలో ముఖ్యంగా కామాక్షి పురం వెంకటరెడ్డి నగర్ వాసవి నగర్ , రామ్ రెడ్డి నగర్, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని, మ్యాన్ హోల్ కవర్స్ ఆధునికరించాలని , అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ వేయాలని, రాంరెడ్డి నగర్ లోని ఓపెన్ డ్రైనేజ్ ను ఆధునికరించాలని, కలుషిత నిటి సమస్యను పరిష్కరించాలని, త్రాగునీరులో ప్రెజర్ సమస్య పరిష్కరించాలని, పారిశుధ్య నిర్వహణ చేయించాలని, రోడ్లపై వర్షపు నీటి నిలువ లేకుండా చేయాలని, సిసి రోడ్ ప్యాచ్ వర్క్, నవరంగ్గూడ,డ్రైనేజీ మ్యాన్ హోల్ కవర్స్ మార్చాలని , రోడ్లపై వేసిన చెత్త చెదారం తొలగించాలని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఆధునికరించాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట బంచ్ కేబుల్ వేయాలని, వెంకటరెడ్డి నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ,రామ్ రెడ్డి నగర్ లోని బస్తీ దావఖాన లను సందర్శించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈ పాదయాత్రలో జల మండలి మేనేజర్ రవీందర్, హబ్సిగూడ జిహెచ్ఎంసి సాయికిరణ్, ఎలక్ట్రికల్ లైన్మెన్, హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బి వి చారీ, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, మనోహర్, అరటి కాయల భాస్కర్ ముదిరాజ్, పిట్టల నరేష్ ముదిరాజ్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, దప్పు గిరిబాబు , మేకల ముత్యంరెడ్డి, పల్లె నర్సింగరావు, ఎండి ముస్తాక్ తదితరుల్లు పాల్గొన్నారు.

## ప్రజా సేవకై రాజకీయల్లోకి వచ్చా

### రిటైర్డ్ జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ రాంకిషన్.



జన్నారం, ఆగస్టు 11, ప్రజాపాలన: ఖానాపూర్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయల్లోకి దిగుతున్నానని త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని మండలంలోని ధర్మారం తండాకు చెందిన రిటైర్డ్ ఇండిస్ట్రీయల్ జనరల్ మేనేజర్ జాదవ్ రాంకిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా పనిచేసినప్పుడు యువతకు స్వయం ఉపాధి కల్పించడంలో తన వంతుగా కృషి చేశానని ఖానపూర్ నియోజక వర్గంలో నాన్ లోకల్ వాళ్లే రాజ్యమేలుతున్నారని ఈ సారి ఎన్నికల్లో స్థానికులకే ప్రజలు ఎమ్మెల్యే గా ఆవకాశం ఇవ్వాలని కోరారు. ఖానాపూర్ నుండి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ను ఆశిస్తున్నానని ఇప్పటికే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిశానని అన్నారు. స్థానికున్ని కాబట్టి తనకు నియోజకవర్గంలోని అన్ని సమస్యలపై అవగాహన ఉందని త్వరలోనే అన్ని మండలాల్లో పర్యటించి ప్రజలను నేరుగా కలుస్తానని తెలిపారు. ఈ సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చౌహన్ రాంనాయక్,పున్నం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 11, ప్రజాపాలన :ఉద్యోగంలో కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావుతో కలిసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 7 మందికి క్రమబద్ధీకరణ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించినప్పుడు ప్రజల మన్ననలు పొందుతారని, జిల్లాలో 218 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉండగా జిల్లా పెర్ఫార్మెన్స్ కమిటీ ద్వారా 116 మందిని క్రమబద్ధీకరణ కొరకు సిఫారసు చేయగా 7 మందికి ఉత్తర్వులు అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలుగా గ్రామ స్థాయి నుండి అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఉత్తర్వులు పొందిన పంచాయతీ కార్యదర్శులు తమకు కేటాయించిన స్థానాలలో అంకితభావంతో పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను గ్రామీణ స్థాయిలో అర్హులైన లబ్దిదారులకు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో 21వ వార్డు నందు మొక్కల పంపిణీ



మధిర ఆగస్టు 11 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి 21వ వార్డ్ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి ఆధ్వర్యంలో హరితహారం లో భాగంగా 21వ వార్డులో చర్చి స్కూల్ ఆవరణలో ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అనంతరం స్పెషల్ డ్రైవ్ చేస్తూ సీజన్ వ్యాధుల నుండి ఆరోగ్యం కాపాడుకోవాలని ఈ సందర్భంగా మొక్కలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని మన వార్డులో సీజన్ వ్యాధి నుండి ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యం ఉండాలని ప్రతి ఒక్కరు బాధ్యత ఉండాలని ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి ప్రతి ఒకరు పచ్చదనం పరిశుభ్రతతో ఆరోగ్యంతో ఉండాలని వారు తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు యార్రగుంట రమేష్, మెప్మా ఆర్ పీ, అంగన్వాడీ టీచర్, వార్డు సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాస్ డ్రగ్ కార్యక్రమంను తనిఖీ చేసిన అధికారుల బృందం





మధిర రూరల్ ఆగస్టు 11 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోతెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఈరోజునుండి ప్రారంభం ఐన మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ బోధ కాలు వ్యాది నివారణ మాత్రలుపంపిణికార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసి న ప్రోగ్రాం లో భాగంగా మండలం పీహెచ్సీ దెందుకు రు ప్రపంచం ఆరోగ్య సంస్థ తరుపున ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ డా రాజేంద్ర కుమార్ సింగ్ మరియు జిల్లా మలేరియా నివారణ అధికారి డాలక్ష్మి నారాయణ బృందం పీహెచ్సీ దెందుకు రు మరియు దెందుకు రు ప్రాధమిక పాట శాలసందర్శించి మాస్ డ్రగ్ పని తీరు తనిఖీ చేసి సిబ్బంది నీ పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్న రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి వక్క రు త మ వయసు ను బట్టి తప్ప కుండా మూడు మందు లు బోధ వ్యాధి రాకుండ మ్రింగి లి అని చూసించి నారుఅదే విధంగా పిపి యూనిట్ క్రింద మధిర బస్టాండ్ సెంటర్ తనిఖీ చేసి నారు ఈ కార్యక్రమం లో డా సురేష్ డా పృథ్వి ఫార్మసీ స్టు వీనిలా పద్మావతి హెచ్ వి మోక్ష రాని కౌసెల్య ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్ లు పాట శాలఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు ఉండవా: కండక్టర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి..



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు ఉండవా అంటూ, ప్రభుత్వ అధికారులనూ సైతం కలిసిన సరే న్యాయం జరగడంలేదని ఓ కండక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కండక్టర్ మూగ రాజ గట్టు మాట్లాడుతూ..జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో రెవిన్యూ డివిజన్ లో పనిచేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ భూములను, ప్లాట్ లను ఫోర్జరీ చేసి గత ఐదు సంవత్సరాలనుండి రైతు బంధు వంటి పథకాలతో లబ్ది పొందుతున్నాడని ఆరోపించారు. ఆ సొమ్మును రికవరీ చేసుకుని,అతనిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తాను గత నాలుగు సంవత్సరాలనుండి ఈ విషయమై ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నులిపురుగుల నివారణ వారోత్సవాలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు



మధిర రూరల్ ఆగస్టు 11 ప్రజా పాలన ప్రతినిధి మండలంలో మహాదేవపురం మాటూరుపేట, గ్రామాలలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ వైద్య శిబిరాలను గ్రామ సర్పంచులు శ్రీమతి నకరికంటి బంగారమ్మ, రావూరి వెంకట శివ నాగ కుమారి ప్రారంభించారుఈ పశు వైద్య శిబిరాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి, నులిపురుగులు నివారణ మందులు పంపిణీ చేసినారుఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అల్ప ఆదాయం కలిగిన ప్రజలు వ్యవసాయం, పశుపోషణ, తోనే ఆధారపడి జీవిస్తున్నారని ఇటువంటి పశు వైద్య శిబిరాలు ఎంతో మేలు చేసి పశు సంపద, పాల ఉత్పత్తి, వ్యవసాయంనకు తెల్ల పశువులు దుక్కులకు ఆటంకం లేకుండా, వ్యాధులు రాకుండా దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ లు రఫీ అహ్మద్, లక్ష్మణ రావు, జె వి ఓకొండల రావు, వి ఏ రమేష్, ఓ ఎస్ లు భాస్కర్, వెంకటేశ్వర్లు, సాయి చంద్రిక, జాన్ బీ, కరీమూన్, పశు మిత్ర బుజ్జి, గోపాల మిత్రులు వలరాజు, సురేష్, అప్పారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


## సంపాదకీయం

శనివారం 12, ఆగష్టు 2023

# సైన్స్ పేరుతో మనువాదుల అభూత కల్పనలు

పురాణాలలో ఉంది అంటే జనం లోగడ ప్రతిదీ నమ్మేవారు. ఈ ఆధునిక కాలంలో ట్రెండ్ మారింది. సైన్స్ అని చెపితేనే నమ్ముతున్నారు. అందువల్ల ప్రతి విషయంలో లేని సైన్స్‌ను మనువాదులు బయటికి తీస్తున్నారు. దాన్ని చూపుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. అసలైతే సైన్స్ అని చెప్పినప్పుడు రుజువులు, నిరూపణలూ కావాలి! పిట్టకథలు చెప్పినట్లు చెపితే కుదరదు. 1. మనువాదులు ప్రచారం చేస్తున్న కొన్ని సూడోసైన్స్ విషయాలు చూద్దాం... దేవాలయాల్లో భక్తులు గంట కొట్టిన తరువాత ఆ గంట కింద మూడు నిముషాలు నిలబడితే శరీరంలోకి పాజిటివ్ ఎనర్జీ వస్తుందని, మనసు ప్రశాంతంగా ఉంటుందని, అందులో ఎంతో సైన్స్ ఉందని బ్రాహ్మణిజం ప్రచారం చేస్తోంది. గంటలు మామూలు ఇత్తడితో కాకుండా, ఇతర లోహాలు కూడా కలిపి, ఒక లోహ మిశ్రమంతో వాటిని తయారు చేస్తారు. ఈ గంటలు తయారు చేసేవారిని 'ఘంటాసాజ్' అని పిలుస్తారు. గంట కొట్టిన తర్వాత అది రెండు నిముషాల యాభై అయిదు సెకన్లపాటు ప్రకంపనల్ని విడుదల చేయాలంటే – అలా చేసే విధంగా ఈ గంటల కార్మికులు లోహాల నిష్పత్తిని ఏర్పాటు చేసుకుంటారని, అందుకు కొంత సాంకేతిక పరిజ్ఞానం అవసరమనీ చెపుతారు. ఇవన్నీ నిజమే కానీ... ఆ ప్రకంపనలు ఆగిపోయే వరకు ఆ గంట కిందే నిలబడితే వెలువడే ఎనర్జీకి కొలమానం లేదు. వెలువడుతుందన్న దానికి రుజువు లేదు. ఆ పాజిటివ్ ఎనర్జీ శరీరానికి ఏవిధంగా ఉపయోగపడుతుందీ అన్నదానికీ నిరూపణ లేదు. గుడులకు భక్తులు తగ్గిపోతున్నారనీ, ఆ వచ్చిన కొందరు గుళ్ళలోంచి త్వరత్వరగా వెళ్ళిపోతున్నారని బ్రాహ్మణవాదులకు భయం పట్టుకున్నట్టుగా ఉంది. అంతే! అలాంటి ప్రకంపనాల ప్రభావం శరీరం మీద ఎలా ఉంది? మానసికంగా కానీ, ఆరోగ్యపరంగా కానీ ఎలాంటి మేలు జరుగుతుంది– అనేది ప్రాయోగికంగా చూపాలి. చూపలేకపోతే అది ఉట్టి గ్యాసే...2. అలాంటిదే ఆరా గురించి ఓ కథ అల్లి ప్రచారం చేస్తున్నారు. 'ఆరా' అంటే మనిషి తల చుట్టూ ఉంటుందని భావించే కాంతి పుంజం – తేజస్సు. చిత్రాలలో హిందూ దేవతల తలల చుట్టూ గుండ్రంగా కాంతి పుంజం – వెలుగు ఉన్నట్టు చిత్రకారులు చిత్రిస్తారు. అదే ఆరా. అలాంటి ఆరా మనుషులకు కూడా ఉంటుందని మైసూరు దత్తపీఠం దత్త విజయానంద తీర్థ స్వామీజీ ఒక వీడియోలో సందేశం ఇచ్చారు. విదేశీయులతో కలిసి ఓ ఇరవై మందిని తీసుకుని ఆయన గోశాల దగ్గరికి వెళ్ళారట. వీరితో పాటు ఒక డాక్టర్ను ఒక సైంటిస్టును కూడా తీసుకుని వెళ్ళారట. వీళ్ళు ఆరాను కొలిచే పరికరాలు కూడా తీసుకుని వెళ్ళారట. విషయమేమంటే మొదట పరీక్షించినప్పుడు ఆరా లేని వాళ్ళకు, గోప్రదక్షిణ చేసి రాగానే ఆరా పెరిగిందట. దేశీయ గోవుల ప్రదక్షిణ హిందూ ధర్మానికి అవసరం అని ఆయన చెప్పారు. గోపూజ, గో సన్నిధి, గో ప్రదక్షిణ, గో సంరక్షణను ప్రమోట్ చేయడం కోసం ఆ స్వాములు అల్లిన కట్టుకథ అని తెలుస్తూనే ఉంది. ఆధ్యాత్మికత, అనుష్టానం వంటి బ్రాహ్మణిజానికి సంబంధించిన గాలి కబుర్లు చెప్పి జనాన్ని మోసం చేయడం తప్ప, వీరు, వీరి ఆరా, గోప్రదిక్షణ వాస్తవంగా దేనికి ఉపయోగమో రుజువు చేయాలి. ఇందులో డాక్టరు, సైంటిస్టుల ప్రసక్తి తెచ్చారు. ఎందుకంటే సైన్సు – సాంకేతిక పరికరాలూ అంటేనే జనం నమ్ముతారు గనక! ఊరికే చెప్పడం వల్ల లాభం లేదు. ఆ వీడియోలోనే ఆరాను ఎలా కొలిచారో కూడా చూపించాల్సింది. ఆ ఆరా ఎవరికి ఏ విధంగా ఉపయోగపడిందో కూడా ప్రత్యక్షంగా జనానికి చూపించాల్సింది కదా? ఇలా సైన్సు పేరును తమ అంధ విశ్వాసాల వ్యాప్తికి వాడుకోవడం దుర్మార్గమైన పని. వివేకమున్న అధికారులు, ప్రభుత్వాధినేతలు ఉంటే... ఇలాంటి వారిని సత్వరమే అరెస్ట్ చేసి జైల్లో పెట్టేవారు. కానీ, ఈ దేశంలో అలాంటి పని జరగదు. ఎందుకంటే ప్రభుత్వాలే గుడ్డి నమ్మకాల్లో కళ్ళు మూసుకుని ఉన్నాయి కాబట్టి! గుళ్ళు గోపురాల కట్టడాలకు ప్రజాధనం వృధా చేస్తుంటాయి కాబట్టి! కనిపించే ప్రజల అవసరాల కంటే, వీరికి కనపడని దేవుడికి కట్టడాలు కట్టడం కావాలి కాబట్టి! శతాబ్దాలుగా యజ్ఞయాగాల పేరుతో గోవుల్ని బలి ఇచ్చిన విషయం చెప్పుకోరెందుకూ? తమ పూర్వీకులు చేసిన తప్పిదాల గూర్చి విచారించరెందుకూ? మనోభావాలు దెబ్బతిన్నాయని గగ్గోలు పెట్టే మూరు?లంతా తమ మనోభావాలు తక్షణం మార్చుకోవాలి. ఎందుకంటే వాస్తవాలు, నిజాలు ఎప్పుడూ అలాగే ఉంటాయి.3. ఒక పరిశోధనా సంస్థ బయట కొందరు బ్రాహ్మణార్యులు తచ్చాడుతూ కనిపించారు. గేటు దగ్గర సెక్యూరిటీ వాళ్ళకు మాయమాటలు చెప్పి – లోపలికి వెళ్ళి వరండాలో కూర్చున్నారు. వాళ్ళను గమనించిన ఓ పరిశోధకుడు 'పాపం! ఏమిటో వీరి బాధ' అనుకుని మాట్లాడించాడు.'ఏమిటండీ! మీరు ఎవరిని కలవాలి?' అని అడిగాడు.''అబ్బే ఏం లేదండి. లోపల మనవాళ్ళు పరిశోధనలు చేస్తున్నారు కదండీ! వారేదైనా విషయం కనిపెట్టి ప్రకటించగానే–మేం వెళ్ళి మన పురాణాల్ని తిరగేస్తామండీ అంతే!" అన్నాడు.'అంతేనా? అంతకన్నా మీరు ఎక్కువే చేస్తారు! ఎన్నిసార్లు చూడలేదూ? ఇప్పుడిక్కడ మేం కనిపెట్టింది చెపితే – అది తీసుకుని మీరు బయటికి వెళతారు. ఫలానా అంశం మా పూర్వీకులు మా పురాణాలలో ఎప్పుడో రాసిపెట్టారు అని టముకు వేస్తారు.'ఔన్నత్యం పూర్వకాలం నుండి ఎలా ఉందో – అది చెపుతామన్నమాట!'"చెపుతారు. బాగానే ఉంది గానీ, మేం వైజ్ఞానికంగా కనుగొని చెప్పిన దానికీ, మీరు ఉత్తుత్తిగా పుట్టించి చెప్పిన దానికి పొంతన ఉండదు. మీరు చెప్పేదానికి సరైన వివరణలు, రుజువులూ ఉండవు. ఇంకా ఎందుకు వృధా ప్రయాస ? "వృధా ప్రయాస ఎలా అవుతుందండీ? మమ్మల్ని నమ్మేవాళ్ళు కూడా దేశవ్యాప్తంగా ఉన్నారు. మీరు చెప్పేది అర్థం చేసుకోవాలంటే ఆ విషయంలో కొంత పరిజ్ఞానం ఉండాలి. మేం చెప్పేది నమ్మాలంటే ఏదీ అవసరం లేదు. చెప్పింది చెప్పినట్టు గుడ్డిగా నమ్మితే చాలు. అయినా బాగోగులు ఆలోచించి చెప్పడానికి మేం ఉన్నాం గదండీ? సామాన్యులు ఎందుకండీ ఆలోచించడం?" 'చాలు.. చాలు... దేశానికి మీరు చేసిన నష్టం చాలా ఉంది. మీరేం చెప్పినా ఏ పురాణం ప్రసక్తి తెచ్చినా జనం ఎవరూ నమ్మరు. రుజువులు, సాక్ష్యాలు చూపితేనే నమ్ముతారు. మా పరిశోధనకు అన్ని ఆధారాలు, రుజువులూ ఉన్నాయి కాబట్టి, ప్రజలు నమ్ముతున్నారు. వారికి మా మీద విశ్వాసం ఉంది. మూఢ విశ్వాసాలు వ్యాప్తి చేసే మీ మీదే లేదు. వేం ఏం కనిపెడతావో కనుక్కొని, దాన్ని మీ ఖాతాలో అక్రమంగా వేసుకోవాలని 'గోతికాడి నక్కల్లాగ' మీరు ఎదురు చూస్తున్నారు.

# రాజ్యాంగం రాజకీయం వేరైన దుస్థితి!




పంద్రాగస్టు పండగ అంటే-- మువ్వన్నెల జెండా ఎగరవేసి, జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి, సాయంత్రం టీవీలో సర్దార్ పాపారాయుడు లాంటి దేశభక్తి సినిమా చూసి ముగించే సెలవు దినంగా చూడడం ఆనవాయితీగా వస్తూ ఉన్నది. కానీ ఎంతకాలం ఇలా? మనం ఒక జాతిగా మరికాస్త లోతుగా ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకు అమృతోత్సవాలు ముగిసిన తర్వాత వస్తున్న ఈ పంద్రాగస్టును ఒక సందర్భంగా భావించవచ్చు.

మనది ఒకనాడు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. కానీ నేడు అది ప్రధానమంత్రిత్వ ప్రజాస్వామ్యంగా మారిపోయింది. ఈ స్థితిలో రాజ్యాంగ వ్యవస్థ అంతా ఒక్క వ్యక్తి చుట్టూ పరిభ్రమిస్తున్నది. ఆ వ్యక్తే శక్తిగా మారి యావత్ దేశాన్ని శాసించే పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా మన రాజ్యాంగంలో పార్లమెంటుకు కల్పించిన విశిష్ట స్థానాన్ని మనం నిలబెట్టుకోలేకపోయాము. ఒక వ్యవస్థగా పార్లమెంటు మొదటి నుంచీ ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మ అయ్యింది.

పార్లమెంటరీ పరిభాషలో మంత్రులు మినహా, సభ్యులందరూ ప్రైవేట్ మెంబెర్స్‌గానే పరిగణింపబడతారు. అధికార పక్షం సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు అనే తేడా లేదు. ప్రభుత్వ తీరును సునిశితంగా గమనిస్తూ, ప్రశ్నల రూపంలో ప్రభుత్వాన్ని జవాబుదారీగా నిలబెట్టాల్సిన బాధ్యత సభ్యులందరిదీ. ఈ బాధ్యత పార్టీలకతీతమైనది. కానీ, రాజకీయ కారణాలతో, ప్రభుత్వ పనితీరును నిశితంగా గమనించే పాత్రను సభ్యులు విస్మరించారు. అధికార పక్షం సభ్యులు గనక ప్రభుత్వ పనితీరు మీద అదే పనిగా ప్రశ్నలు సంధించుతుంటే పార్టీ నాయకత్వం దృష్టిలో అసమ్మతివాదులుగా ముద్రపడతారు అని భయం. వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్టు దక్కదని భయం.

పరిణతి గల ప్రజాస్వామ్య వ్యవస్థలో సభలో ప్రజాప్రతినిధుల పాత్రకు నాలుగు కోణాలుంటాయి. మొదటగా తమ మనస్సాక్షి ప్రకారం నడుచుకోవాలి. రెండవది తనను ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవాలి. మూడవది పార్టీకి విశ్వసనీయంగా నడచుకోవాలి. తనకు టిక్కెట్టు ఇచ్చిన పార్టీ నాయకత్వం, మేనిఫెస్టో, ఎన్నికల గుర్తు, పార్టీ కార్యకర్తలు, నాయకులు చేసిన ప్రచారం ఆధారంగా గెలుపొందుతారు గనక పార్టీ పట్ల బాధ్యతను విస్మరించరాదు. ఇహ నాలుగవది ఏ రాజ్యాంగం మీద ప్రమాణం చేశారో ఆ రాజ్యాంగ విలువలను నిలబెట్టే విధంగా నడుచుకోవాలి. కొన్ని సందర్భాల్లో సభ్యులు ఈ నాలుగు కోణాల మధ్య సంఘర్షణకి లోనవుతారు. సభ్యుల విజ్ఞత, పరిణతితోనే ఈ సంఘర్షణ నుంచి బయటపడగలరు. అయితే నేడు కేవలం పార్టీ అభీష్టం మేరకే నడుచుకోవటానికి మొగ్గు చూపుతున్నారు.

అందువలన ప్రశ్నించటం అనేది ప్రతిపక్షాలకే పరిమితమైంది. కానీ ప్రభుత్వం ఏమి చేసినా వ్యతిరేకించాలి అన్న ధోరణిలో ఉంటున్నాయి ప్రతిపక్షాలు ఈ మధ్యకాలంలో. ప్రతిపక్షం ప్రజల మనోభావాలను ప్రతిబింబించేలా వ్యవహరించాలిగానీ ప్రతిపక్షం కాబట్టి ప్రభుత్వం ఏం చేసినా దాన్ని వ్యతిరేకించాలనుకోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకం. అది ప్రజల తీర్పును గౌరవించకపోవటమే.

సభాధ్యక్షుడిగా పిలవబడే స్పీకరు అధికారపక్షానికి అనుకూలంగానే నడుచుకుంటున్నారు గానీ స్వతంత్రంగా ఉండరు వారి విధినిర్వహణలో. దీనికి కారణం కూడా స్వతంత్రంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్టు రాదన్న భయమే. పైగా స్పీకరు కన్నా మంత్రి పదవి మీద మక్కువ ఎక్కువ మన నాయకులకి. పరిపాలనలో మంత్రులకు ఉండే అధికారం స్పీకరుకు ఉండదు కదా. ఆ విధంగా స్పీకరు పదవిని కూడా రాజకీయం నిర్వీర్యం చేసింది. స్పీకరు పనిభారం తగ్గించటానికి రాజ్యాంగం డిప్యూటీ స్పీకరు పదవిని కల్పించింది. ఈ పదవికి పెద్దగా అధికారాలు లేకపోయినా కొంత హంగు ఆర్భాటం ఉంటాయి. అయితే ఈ పదవిని రాజకీయాలకు త్యాగం చేశారు మన నాయకులు. స్వతంత్రం వచ్చిన తరువాత మొట్టమొదటిసారి లోక్?సభలో అధికార పక్షానికి తగినంత బలం ఉన్నా కూడా డిప్యూటీ స్పీకరు పదవిని ఖాళీగా ఉంచిన ఘనత నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానిది.

మన రాజ్యాంగంలో గవర్నరు పదవిలో ఉన్నవారు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి. కానీ క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న నేతలను గవర్నర్లుగా నియమించటం వలన రాజ భవనాలు రాజకీయ కలాపాలకు వేదికలుగా మారినవి.

మన వ్యవస్థలో ప్రధానమంత్రిది అత్యంత కీలక స్థానం. మన ప్రధాని ఒక రాజకీయ నేతగా మాత్రమే కాకుండా రాజనీతిజ్ఞుడిగా దేశానికి దిశాదశా సూచించాలని ఆశిస్తుంది మన రాజ్యాంగం. కానీ నేటి ప్రధానులకు వ్యక్తిత్వం కన్నా వక్తృత్వమే ఆయుధంగా మారింది. అందుకే నేడు అంతా రాజకీయ కోణమేగానీ దేశ ప్రయోజనాలు ముఖ్యం కాకుండాపోయాయి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపట్ల అవగాహన లేదు. భాషలో సౌమ్యత లేదు, భావంలో హుందాతనం లేదు. మణిపూర్ మండుతుంటే ప్రధాని పార్లమెంటుకు రాకుండా మౌన ముద్రదాల్చటం దేశ ప్రజలకు చాలా కష్టం కలిగించింది.

సామాన్యుడు అవస్థలో ఉన్నప్పుడు ఆఖరి ఆశాకిరణంగా ఉండాల్సిన న్యాయ వ్యవస్థ కూడా నేడు అవస్థలో వున్నది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటానికి స్వతంత్రంగా వ్యవహరించే మీడియా సంస్థలే ఆఖరి ఆశాకిరణం. కానీ మన దేశంలో మీడియా తన పాత్ర పోషిస్తున్నదా అన్నది ఒక ప్రశ్న. ఈ విషయంలో జాతీయ మీడియా సంస్థల కన్నా కనీసం ప్రాంతీయ మీడియా సంస్థలు మెరుగుగా పని చేస్తున్నాయి అనిపిస్తున్నది.

# మణిపూర్ ఘర్షణల్లోకి ఆరెస్సెస్‌ను లాగుతారేం?

'అబద్ధాలబాటపై అంతర్యుద్ధం వైపు అడుగులు!' అంటూ ఎన్. వేణుగోపాల్ రాసిన వ్యాసం (04.08.2023) రాష్ట్రీయ స్వయం సేవక సంఘం (ఆరెస్సెస్)పై అనవసరమైన ద్వేషాన్ని, ఆక్రోశాన్ని ఆపాదించే విధంగా ఉంది. మణిపూర్ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు మూల కారణాలను విశ్లేషించకుండా, అందుకు కేవలం హిందూ సంస్కృతిని అనుసరించే మెయితీ తెగ ప్రజలు, అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రమే కారణమని ఏకపక్షంగా నిర్ణయించడం వాస్తవాలను దాచివేయడమే! ఎన్. వేణుగోపాల్ తమ వ్యాసంలో 'మెయితీలు చేసిన మూకదాడులలో దాదాపు రెండు వందల మంది హత్యకు గురయ్యారనీ, వేలాది మంది గాయపడ్డారనీ, నిరాశ్రయులయ్యారనీ, వందలాది గ్రామాలు, క్రైస్తవ చర్చిలు తగులపెట్టబడ్డాయనీ, అనేకమంది ఆదివాసీ స్త్రీలు అత్యాచారాలకు గురయ్యారనీ', చెబుతూ, 'కుకీలు చేసిన ప్రతిదాడులలో కూడా మెయితీలకు ప్రాణనష్టం జరిగింద'ని ఓ మాటతో సరిపెట్టారు. కుకీల విషయంలో ఎంతమంది చనిపోయిందీ, ఎన్ని చర్చిలు ధ్వంసం అయిందీ, ఎంతమంది నిరాశ్రయులైనదీ లెక్క చెప్పి, అవతల వైపు ఎంతమంది చనిపోయారు అనే విషయంలో లెక్కలు దాచడం ఎందుకు?



దేశంలో ఏ ప్రాంతంలో మత ఘర్షణ జరిగినా -- అందులో ఆరెస్సెస్ పాత్ర ఉందని అబద్ధాలు అల్లేందుకు ఈ దేశంలో ఒక ప్రత్యేక వ్యవస్థే నడుస్తూ ఉన్నది. ఆ సంస్థను దూషించకుండా, ద్వేషించకుండా ఉంటే ఈ వ్యవస్థకు ఉనికే కరువవుతుంది. మణిపూర్ సంఘటనలలో కూడా ఆరెస్సెస్ ప్రమేయాన్ని చొప్పించడం, ఆ సంస్థపై అభాండాలు వేయడమనే దురుద్దేశం ఈ వ్యాసంలో స్పష్టంగా కనబడుతున్నది. సోషల్ మీడియా ఫ్యాక్టరీల పది అబద్ధాలు అంటూ వాటిని సుదీర్ఘంగా వివరించారు వ్యాసకర్త. వారివి అబద్ధాలు అయినప్పుడు%--% మెయితీలు కుకీ తెగల భూములు లాక్కోవాలనే ప్రయత్నం, కుకీ తెగలు ఉపయోగించే ఆయుధాలు చైనా, మయన్మార్ దేశాల నుంచి రాలేదని చెప్పడం, మయన్మార్ నుంచి చొరబాటుదారుల ప్రవేయం లేదని బుకాయించడం, స్వదేశీ పారిశ్రామికవేత్తలకు మణిపూర్ అడవులను, ఖనిజ సంపదను దోచి పెట్టాలన్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దురుద్దేశమనడం, క్రైస్తవ మతంపై వ్యతిరేకత హిందూ మతోన్మాదం మణిపూర్ సంఘర్షణలకు ఒక కారణమనడం%--%వేణుగోపాల్ నిరాధారంగా తన వ్యాసంలో ప్రస్తావించిన ఈ అంశాలు సత్యశోధన కిందికి వస్తాయా?




ఈశాన్య రాష్ట్రాల నేపథ్యాన్ని విశ్లేషిస్తే -- అస్సాం, నాగాలాండ్, మిజోరం రాష్ట్రాలలో చెలరేగిన తీవ్రవాద గ్రూపుల హత్యలు, అరాచకాలు, భారత ప్రభుత్వ వ్యతిరేక చర్యలు లెక్కలేనన్ని! 'ఇండియన్ డాగ్స్ గో బ్యాక్' అనే నినాదాలతో ఒకప్పుడు ఈశాన్య ప్రాంతమంతా దద్దరిల్లింది. నాడు కేంద్రంలోనూ, త్రిపుర మినహాయించి తక్కిన ఈశాన్య రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. దేశ విభజన సమయం నుంచి నేటి వరకు చోటు చేసుకున్న మత సంఘర్షణలను, నరమేధాలను విశ్లేషిస్తే –దేశంలో మత ఘర్షణలకు, అశాంతికి కారకులు ఎవరో, నష్టపోయింది ఎవరో, అన్ని మతాల సారం ఒకటేనని నమ్మి, మోసపోతున్న హిందువుల దయనీయ స్థితి ఏమిటో స్పష్టమౌతుంది. కశ్మీరు లోయలో లౌకికవాద ప్రభుత్వాల సాక్షిగా జరపబడిన నరమేధం నేపథ్యంలో, మణిపూర్ హింసమీద పార్లమెంటును స్తంభింపజేయడం, ఈయూ, అమెరికా బ్రిటన్ పార్లమెంటులు నిరసనలను తెలియజేయడం వంటి పరిణామాలను గమనిస్తే వెనుక ఉన్న వాస్తవం బోధపడుతుంది.

లౌకికవాదం ముసుగు వేసుకొని తాము చెప్పిందే సత్యమని బుకాయించేవారి ఆలోచనా సరళి మారాలి. ప్రతీ విషయంలో హిందువులను దోషులుగా నిలబెట్టే పరిస్థితి మారకపోతే– ఈ దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం కనుమరుగవుతాయి. దేశ విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, రాజకీయ పార్టీలూ, వాటి అనుబంధ సంస్థలూ, వాటి అనుయాయులు విజ్ఞతతో వ్యవహరిస్తే మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలు చెక్కబడతాయి.

# ఆగని భూ కబ్జాలు

హాజీపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో ప్రభుత్వ భూములు పెద్ద మొత్తంలో కబ్జాలకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ భూము ల్లో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయనే సమచారం రెవెన్యూ అధికారులకు ఉన్నా కాపాడే యత్నం చేయడం లేదు. కనీసం స్థలం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో కబ్జా రాయుళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు. అడిగే నాథుడు లేకపోవడంతో దర్జాగా ప్రభుత్వ భూమిలో ఏకంగా రోడ్ల నిర్మాణం చేపట్టారు. ట్రాక్టర్‌తో చదును చేసి హద్దు రాళు పాతారు. నాలుగు రోజులుగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిలో అడ్డా వేసి మరీ కబ్జాకు యత్నిస్తున్నారు.



ప్రభుత్వ స్థలంలో ఎలాంటి చర్యలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నా వేంపల్లి గ్రామంలో అవేమీ అమలు కావడం లేదు. పాలకుల కనుసన్నల్లో నాలుగు రోజుల క్రితం కొందరు ప్రైవేటు వ్యక్తులు స్థలంలో కొలతలు తీయడం వివాదాస్పదంగా మారింది. ఇటీవల బదిలీపై వెళ్లిన మండల సర్వేయర్ ఒకరు ఇందుకు సహకరించడం చర్చనీయాంశం అవుతోంది. తన పరిధి కాకపోయినా ఏకంగా ప్రభుత్వ స్థలంలో సర్వేయర్ పర్యటించడం, అతను దగ్గరుండి కొలతలు తీయించడం వివాదాస్పదంగా మారింది. వేంపల్లి శివారు సర్వే నంబర్ 210లో మూడెకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. అందులో ఇప్పటికే కొందరు ఇళ్ల నిర్మాణం చేసుకోగా తాజాగా అధికార పార్టీ అండదండలతో కొందరు మిగతా స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉండడంతో ఆ ప్రాంతంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు ప్రభుత్వ భమిని కబ్జా

## బోద వ్యాధి టాబ్లెట్లు మ్రింగి తే "బోధ వ్యా ది నివారణ: డా .వామలత




మధిర రూరల్ ఆగస్టు 11 ప్ర జా పాలన ప్రతిదీమండలం లో రెండు వరోజు బోధ కాలు వ్యాధి నివారణ మాత్రలు బూత్ లెవల్ పిల్లలు కూ పెద్ద లుకు సా మూ హి కా ము గా గ్రామ ల్లో పట్టన్న ల్లో డ్రగ్ సెంటర్ స్ ఏర్పాటు చేసి పీహెచ్సీ వైద్య లు డా వృధ్వి ఆధ్వర్యంలో లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున పారా మెడికల్ బృందం చే పడుతున్న రు ఈ కార్యక్రమం లో భాగంగా మధిర బస్తీ దావఖన లాడక బజర్ ఎర్యా అంగన్వాడీ సెంటర్ సాయి బాబా గుడి ఎర్యా లో నిర్వహించడం జరిగింది అదే విధంగా దెందుకు రు ఖమ్మం పా డు మహా దేవపురం మ డు పల్లి మధిర 1 2సబ్ సెంటర్ప్రాంత ల్లో నిర్వహించడం జరిగింది పర్యవేక్షణ గా వైద్య లు సూపర్ వైజర్ బృందం రాపిడ్ రెస్పాండ్ బృందం గా తనిఖీ చేస్తున్నారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య. అంగన్వాడీ ఐకేపీ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

## అయ్యా మా గోడు వినండి.. మా రోడ్డును బాగు చేయండి



మధిర ఆగస్ట 11 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆత్కూర్ సర్వేనెంబర్ 163 ఇళ్ల స్థలాలు నుండి డబల్ బెడ్ రూమ్ వెళ్లే మార్గంలో రోడ్డు మార్గం లేక ముళ్ళ కంచి తో ఉండి రోడ్డు మార్గం లేక ప్రజలు ఇబ్బంది ఉంటుందని ప్రజలు ఇప్పటికైనా రోడ్డు మార్గం వేసి మమ్మల్ని ఆదుకోవాలని మా గోడు వినాలని అధికారులకు తెలుపుతూ తగు చర్య తీసుకోవాలని రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలి తెలిపారు రెండవ వార్డులో ముస్లిం కాలనీలో రోడ్లు అద్వానంగా మారాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కాలనీ రోడ్లు దురదమైయమయ్యాయి. ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మిస్తున్న ఈ ప్రాంతంలోనే రోడ్లు ఇంత అద్వానంగా ఉంటే ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించడం లేదు. మరమ్మతులకు చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డుకి ఇరువైపులా ముళ్ళ పొదలు, పిచ్చిమొక్కలు శుభ్రం చేయడం లేదు. వాన నీరు మురికి గుంటల్లో, కాలువల్లో నిలిచిపోవడం వలన విపరీతంగా దోమలు వస్తున్నాయి. వాటి వలన ప్రజలు మలేరియా డెంగ్యూ వంటి రోగాలు బారిన పడే అవకాశం ఉంది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సీఎం కేసీఆర్ కు మద్యం దుకాణాల మీద ఉన్నశ్రద్ధ, విద్యాలయాల మీద లేదు

**ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ గంధం పుల్లయ్య**



బోనకల్, ఆగస్ట 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో బుధవారం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం అరవింద్ , మరో 7 గురు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి ఒక పాత ఇంటి లో విరిగి పడివున్న ఇటుకలు తీయించే పని విద్యార్థులచే చేయిస్తున్న క్రమంలో ఒక్క సారిగా గోడ విరిగిపడి అక్కడ పనిచేస్తున్న అరవింద్ పై పడడంతో ముఖం లోపలి ఎముకలు విరగడంతో పాటు, కుడి కాలు కూడా 2 చోట్ల విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయాలైన బాలుడిని ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ నందు అడ్మిట్ చేశారు. విషయం తెలుసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి గంధం పుల్లయ్య శుక్రవారం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాలుడిని కలిసి ఆరోగ్య పరిస్థితి ని తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆమ్ ఆద్మీ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. నవోదయ ఘటన మరువక ముందే బోనకల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో మరో ఘటన జరిగిందని,బంగారు తెలంగాణా లో బడులు నిర్వహణకు, మౌలిక వసతులకు నిధులు కేటాయించని కారణంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రమాదకర పనులు బలవంతంగా చేయించడం వల్లనే ఈ సంఘటనలు జరుగుతున్నాయని,ముఖ్య మంత్రి కి మద్యం దుకాణాల మీద ఉన్న శ్రద్ధ, భూములు అమ్ముకోవడంలో ఉన్న శ్రద్ధ, విద్యాలయాల నిర్వహణ మీద, నిధులు కేటాయించడంలో లేదని,పేరుకి గొప్ప ఊరు దిబ్బ అన్నా చందంగా తెలంగాణ ప్రభుత్వం తయారైందని, లక్షల కోట్ల బడ్జెట్ అని ఉదరగొట్టే సీఎం కేసీఆర్ విద్యారంగానికి మాత్రం ఎందుకు కేటాయింపులు జరపడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద దృష్టి పెట్టకపోతే ఆమ్ ఆద్మీ తరపున పోరాటం చేస్తామని తెలియ చేశారు.

# మాల వీరులకు నివాళులు: చెన్నయ్య





హైదరాబాద్ ఆగస్ట 11 ప్రజాపాలన : మాల మృత వీరులకు సకల సంఘాలు ఏకమై ఘనంగా నివాళులు అర్పించారు. మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. శుక్రవారం నాడు లక్ష్మీ కపుల్ ఏసీ గార్డ్స్ లోని ఏటూరి టవర్స్ నందు మాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాల మృత వీరుల సంస్కరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య పాల్గొని ముందుగా మాలమృత వీరులు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,పివి రావు తదితరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, పుణ్య భాను ప్రకాష్ లతో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రజలను విభజించి పాలించే రీతిలో ఎస్సీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ 1997 లో తెచ్చినాడు దీనికి నిరసనగా ఆనాడు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు తన ఉద్యోగాన్ని తృణప్రాయంగా భావించి వదిలేసిన గొప్ప మహానుభావుడు. తదనం తరం ఉమ్మడి సచివాలయం ముట్టడికి రాష్ట్రంలో పిలుపుని చ్చారు. ఈ పిలుపును అందుకొని 11 ఆగస్టు 1997 వ సంవత్సరంలో దాదాపు 5 లక్షల మంది మాల కార్యకర్తలు సచివాలయాన్ని ముట్టడి చేశారు. అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాను సారం మాలలపై లాఠీచార్జి తో పాటు గుర్రాలతో తొక్కించి మహిళలపై పాశవికంగా దాడి చేశారు. ఈ దాడిలో పాణంగి శేషయ్య, రెడ్డి సత్యనారాయణ, గొప్పతోటి నారాయణ, సుదర్శన్ తదితరులు ప్రాణాలు కోల్పోయారు. అంతేకాకుండా వందలాదిమంది గాయపడి వికలాంగులయ్యారు. ఇది చరిత్రలో చీకటి రోజు ఈ మృతవీరులను స్మరించుకుంటూ ఎస్సీల వర్గీకరణ అడ్డుకుంటామని మృతవీరుల ఆశయాలను నెరవేరుస్తామని చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్లు గాజుల నాగరాజు, బైండ్ల శ్రీనివాసు, బంగి ఆనంద్ రావు,రామాంజనేయులు, డేవిడ్, శేఖర్, జె ట్టిగిరి, ప్రసాద్, విజయ రావు రాకేష్, భావన సాహెడ్ న్యాయ వాది పాల్గొన్నారు.

## బాలల సమస్యలపై అధికారులకు వినతి పత్రం సమర్పించిన ఎఫర్ట్ సంస్థ సిబ్బంది



బోనకల్ ,ఆగస్ట 11 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక బోనకల్ మండల కేంద్రంలో లో మహాత్మ జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ హాస్టల్ నందు బుధవారం నాడు హాస్టల్ పరిసరాలను శుభ్రం చేస్తుండగా శిథిలావస్థలో ఉన్నటువంటి భవనం సన్ షేడ్ విరిగిపడి పదవ తరగతి చదువుతున్న ఎం అరవింద్ అనే బాలుడి పై గోడ కూలి కాలు విరిగి ఖమ్మం లోని హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్నాడు. ఈ సంఘటన గురించి వివరాలు తెలుసుకొనుటకు ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ కరుణ హాస్టల్ ను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులను, టీచర్లను పిల్లలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా 264 మంది బాలురు ఉన్నటువంటి ఈ హాస్టల్ లో కేవలం 10 టాయిలెట్లు మాత్రమే ఉన్నాయి. అవి కూడా నీటి సౌకర్యం లేకుండా ఉన్నాయి. వీటిలో కొన్ని పాడైపోయి శిథిలావస్థలో ఉన్నాయి. పిల్లలు నీటిని తీసుకొని టాయిలెట్లకు వెళ్తున్నారు. పిల్లలు బట్టలు ఆరేసుకోవటానికి సరైన సౌకర్యం కూడా ఈ హాస్టల్ నందు లేదు. ఉన్నటువంటి 5 తరగతి గదులను బోధనకు పిల్లలు వసతి ఉండే విధంగా వాడుకోవడం జరుగుతున్నది. ఈ పరిస్థితులు మధ్య ఉన్నటువంటి ఈ హాస్టల్లో చదువుకుంటున్న, వసతి తీసుకుంటున్న పిల్లల యొక్క హక్కులకు భంగం కలగకుండా వారి యొక్క బాల్యాన్ని స్వేచ్ఛగా జీవించేలా వారి చదువును స్వేచ్ఛగా పొందేలా తగిన ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించాలని శుక్రవారం ఎఫర్ట్ సంస్థ వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి , మండల రెవెన్యూ అధికారి కి, మండల విద్యా శాఖ అధికారి కి ఎఫర్ట్ సంస్థ తరఫున వినతి పత్రాలను అందించడం జరిగింది. మండల రెవెన్యూ అధికారి అందుబాటులో లేకపోవడం వలన ఆర్ఐ కి మండల విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడం వలన ఆఫీస్ సిబ్బందికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది. అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న గురుకుల పాఠశాలలో పాతబడ్డ భవనాలను తొలగించి మరల కొత్త భవనాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఎఫర్ట్ సంస్థ వారు అధికారులను కోరారు.

## చెవెళ్లలో బిజెపి జెండా ఎగరవేస్తాం..



చేవెళ్ల,ఆగస్టు 11 (ప్రజాపాలన):చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ నాయకులు వర్రీ తులసిరామ్ విజయ్ కుమార్ నియోజకవర్గ నాయకులతో కలిసి రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ కార్యకర్తలే ప్రాణమని, పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను లక్ష్యాలను ప్రతి ఇంటికి చేర్చడానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. నరేంద్ర మోడీ సుపరిపాలన సంక్షేమ పథకాలు వివరిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమాలను ప్రజలకు తెలియపరుస్తూ వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారంలోకి తేవడానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వచే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని, నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయాన్ని వేదికలుగా చేసుకుని వేదికలుగా చేసుకుని పార్టీని మరింత విస్తరింప చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని భయం కెసిఆర్ కుటుంబానికి కలుగుతుందని, టిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని హెచ్చరించారు..అదేవిధంగా చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగరవేయడం తధ్యమన్నారు. అనంతరం కార్యకర్తలు బిజెపి అభిమానులు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో. విట్టల్ రెడ్డి పాండురంగారెడ్డి అనంత రెడ్డి ప్రవీణ్ రెడ్డి పత్తి సత్యనారాయణ శ్రీనివాస్ యాదవ్ అభిలాష్ వివిధ మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ టీచర్స్ ని ఎం.డి.ఏ,సర్వే నుండి మినహాయించాలి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు11 (ప్రజాపాలన, ప్రతినిధి) : అంగన్వాడీ టీచర్స్ ని ఎం డి ఏ సర్వే నుండి మినహాయించాలని, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు) ఆధ్వర్యంలో డి డబ్ల్యు సావిత్రి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి వనిత మాట్లాడుతూ , అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా, కొనసాగుతున్నాయని జాబ్ చార్ట్ ప్రకారం మేం విధులు నిర్వహిస్తున్నామని,కానీ ఈ నెల 10 నుండి 25వ తేదీ వరకు ఎంఏ ఎం డి ఏ .సర్వే చేయాలని టీచర్లపై అధికారులు ఒత్తిడి తీసుకు వస్తున్నారని,అనారోగ్య సమస్యలు ఉన్నవారిని కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మెడికల్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన పనిని మాతో చేపించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారము పోషణ్ ట్రాకర్ మరియు ఎన్ హెచ్ టి ఎస్. రెండు యూపులలో సర్వే చేసి ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలి పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా ఉండి ఆరోగ్య లక్ష్మి సేవలు .పిల్లల పెరుగుదల పర్యవేక్షణలతో .పాటు శాఖ పరంగా ఇచ్చే అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, ఇప్పటికే అనేకమంది టీచర్లు అనారోగ్యాలతో ఉన్నారన్నారు. అంగన్వాడీ పనులు చేయటమే ఇబ్బందికరంగా ఉంటే ఒకపక్క అంగన్వాడికి ఐసిడిఎస్ కు శిశు సంక్షేమ శాఖకు సంబంధం లేని పనులు సేవా పేరుతో. బిఎల్ఓ పేరుతో ఇప్పుడు ఎం డి ఏ సర్వే పేరుతో మెడికల్ డిపార్ట్మెంట్ మా ఈసెంటర్లకు దూరం చేస్తూ మా బెనిఫిషర్స్ కి అన్యాయం జరుగుతుందన్నారు. కనుక ఇప్పటికైనా శాఖాపరమైన పనులు తప్ప ఇతర పనులు ఏవి అప్పగించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ ప్రాజెక్టు నాయకురాలు సువర్ణ పాల్గొన్నారు

## తల్లాడలో ఇంటింటికి ప్రచారం చేసిన కొండూరు సుధాకర్..



తల్లాడ, ఆగస్టు 31 (ప్రజా పాలన న్యూస్): ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ తల్లాడ పట్టణంలో శుక్రవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న పథకాలను వివరించారు. దీంతో కొండూరుకి గ్రామాల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, గోవిందు శ్రీనివాసరావు, మాగంటి శ్రీను, బానోతు నరసింహారావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామంలోని యువకులు పంజి శ్యాం ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకోవాలి



బోనకల్ ఆగస్టు 11 ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సై ఫలితాల లో జానకిపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి పంజి శ్యాం ప్రసాద్ ను ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి ఎస్సై ఉద్యోగం సాధించిన పం జి శ్యాంప్రసాద్ ను అభినందించారు. ఈ సందర్భంగా చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముందు ముందు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సమాజానికి మంచి సేవ చేయాలని కొని ఆడారు. జానకిపురం గ్రామంలోని యువతి, యువకులు శ్యాం ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని తెలియజేశారు.

## మెట్టుపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



శంకరపట్నం ఆగస్టు 11 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామంలో శుక్రవారము మానకొండూరు శాసనసభ్యుడు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ, అంబేద్కర్ విగ్రహానికి నిర్మాణానికి శంకుస్థాపన, గౌడ సంఘ భవన ప్రారంభోత్సవం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భారీగా పాల్గొని పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కళాకారులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగల సరోజన, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, ఆముదాలపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల మానస వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలి

## టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహణ సభ్యుడు పామేన భీం భారత్ పూలే అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



షాబాద్ : మండల్ మన్మరి గ్రామంలో చిలుకూరి బాలాజీ కాలేజీ అఫ్ ఫార్మసీ వారిచే ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహణ సభ్యుడు పామేన భీమ్ భారత్ మాట్లాడుతూ మన్మరి గ్రామంలో చిలుకూరి బాలాజీ కాలేజీ ఆఫ్ ఫార్మసీ వారు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది అందుకు సహకరించిన మన్మరి మాజీ సర్పంచ్ సత్యనారాయణ న్యాయవాది అంతారం నరసింహులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు హెల్త్ క్యాంప్ నిర్వహించడం ముఖ్య ఉద్దేశం పేద మధ్యతరగతి ప్రజలు డబ్బులు లేక ఎన్నో అవస్థలు పడుతూ ఉంటారు కాబట్టి అనారోగ్యం వచ్చినా కూడా హాస్పిటల్లోకి వెళ్లి చూయించుకునే స్తోమత లేక ఎంతోమంది ఆరోగ్యం క్షీణించి అవస్థలు పడి ప్రాణాలను వదిలే సందర్భాలు ఎన్నో ఉన్నాయి అందుకనే పేద మధ్యతరగతి ప్రజలు ఇలాంటి ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని అన్నారు హెల్త్ క్యాంపులో నిపుణులైన డాక్టర్లు చెకప్ లు చేసి ఖరీదైన మందులు ఉచితంగానే అందజేయడం జరిగిందని అన్నారు డాక్టర్లు చెకప్ లు చేసిన తర్వాత ఆపరేషన్లు సర్జరీలు ఏమన్నా అవసరం ఉంటే హాస్పిటల్ కి వచ్చి సంప్రదించాలని అన్నారు ఈ హెల్త్ క్యాంపులో సుమారు 150 కి పైగా చెకప్ లు చేయించుకున్నారు అందులో బిపి చెకప్ షుగర్ చెక్ బ్లడ్ చెకప్ ఫీవర్ చెకప్ ఇంకా ఇతరత్రా చెకప్ లు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ పవన్ ఏ ఆర్,డాక్టర్ టి రజిత శ్రీ, డాక్టర్ టి. మహేశ్వరి,ఆర్గనైజర్ పార్వతీ భాస్కర్,కన్వీనర్ చంద్రశేఖర రావు బారు,డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ రాం,టీపీసీసీ కార్యదర్శి పిసారి సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అదేక్షుడు చేవెళ్ల నియోజకవర్గం పెంటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బర్ల యాదయ్య ప్రభాకర్ చెన్నయ్య మహేష్,మాజీసర్పంచ్ సత్యనారాయణ, న్యాయవాది అంతరం నర్సింలు, అంబేద్కర్ యువజన సంఘము ప్రసిడెంట్ అర్జునయ్య, వార్డ్ మెంబర్ రాంచెంద్రయ్య, మహేష్ నిరంజన్, రాంచెంద్రయ్య, శ్రీకాంత్,చిన్న రాయుడు,నగేష్, వాసు,నవీన్ సతీష్ ,నర్సింలు (టిల్లు) వెంకటేష్, పరమేష్ శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## చిల్కానగర్ డివిజన్లో బస్తీ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అధికారులకు సూచన



మేడిపల్లి, ఆగస్టు11 (ప్రజాపాలన ప్రతినిధి):చిల్కానగర్ డివిజన్లో నెలకొన్న బస్తీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో డీసీ శ్రీనివాస్ రావును, సానిటరీ అధికారి చందనాను కలిసి సూచించారు.చిల్కానగర్ డివిజన్లో బస్తి సమస్యలపై గడపగడపకి పాదయాత్ర చేపట్టిన సందర్భంగా డివిజన్ వాసుల నుండి తెలుసుకున్న సమస్యలపై ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వివరించి పరిష్కరించాలని రాగిడి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిలకానగర్ డివిజన్లో నెలకొన్న అనేక సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్ల దుస్థితి, మంచినీటి పైప్ లైన్లలో కలుషితనీరు రావడం, కళ్యాణపురిలో రహదారి కిరువైపులా చెత్త డంపింగ్ వేయడం లాంటి సమస్యలను వెంటనే వాటిపై నివారణ చర్యలు తీసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని రాగిడి లక్ష్మారెడ్డి అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలోమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాల్మన్ బాబు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయిబాబా, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, శ్రావణ్ కుమార్, గొల్లూరి ప్రభాకర్, గ్యర కిరణ్, అమీర్, బన్నీ గౌడ్, పవన్, అజయ్, పాల్గొన్నారు.

## చంద్రుపట్లలో బాధితులను పరామర్శించిన నారపోగు దీప్తి..

తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా పాలన న్యూస్): దళిత సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామం ఎస్సీ కాలనీ లో పరిగడుపు కృష్ణ ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలి



బూడిద అయ్యింది కట్టు బట్టలతో నడిరోడ్డు మీద ఉన్నారు. వారి ఇంట్లో ఉన్న పర్నిచరు బంగారు ఆభరణాలు చరవానిలు కులీ పనుల నిమిత్తం దాసిన ఒక లక్ష రూపాయల నగదు పూర్తిగా కాలిపోయాయి సుమారు 5లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది దాతలు తమ దాతృత్వం చాటు కోవాలి ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిత్యావసర సరుకుల పంపిణీ చేసి అన్ని విధాల ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. అభ్యర్థి నార పోగు దీప్తి తన దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆ భాదిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే పరామర్శించక పోవటం బాధాకరం ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 3ఏకరాల భూమి దళిత బందు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో దళిత సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటే కేశవ్ గౌడ్ బీసీ సంఘం మహిళా నాయకురాలు సత్యవతి పాల్గొన్నారు.

## డిప్యూటీ తాహసిల్దార్ శ్రీకాంత్ కు ఎమ్అర్ఓ గా పదోన్నతి



శంకరపట్నం ఆగస్టు 11 ప్రజాపాలన రిపోర్టర్:కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం నయాబ్ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న కళ్యాణపు శ్రీకాంత్ కు తాసిల్దార్ గా పదోన్నతి లభించింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో కల్పిస్తున్న సాధారణ పదోన్నతులలో భాగంగా శంకరపట్నం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న కళ్యాణపు శ్రీకాంత్ కు సిద్దిపేట తహసిల్దారుగా శుక్రవారం ఉత్తర్వులు అందుకున్నారు. పలువూరు ప్రజాప్రతినిధులు ఎమ్ఆర్ఓ కి అభినందనలు తెలియజేసారు.

## పి ఆర్ టి యు వారోత్సవాల సభ్యత్వ నమోదు..



చేవెళ్ల ఆగస్టు 11, (ప్రజాపాలన):రాష్ట్రంలోని అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయిన మన ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ సబ్యత్వ వారోత్సవాలలో పురస్కరించుకొని శుక్రవారం చేవెళ్ల మండలంలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలలో ఊరెళ్ల మల్కాపూర్, గుండాల చెన్వెల్లి పాఠశాలల్లో సభ్యత్వ నమోదును ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్జిల్లా ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ త్వరలోనే ఉపాధ్యాయ సమస్యలు తీరుతాయని ఉపాధ్యాయులకు సంబంధించి 317 బాధిత ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు తీసుకొచ్చే బాధ్యత సంఘం తీసుకుంటుందని , పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరిస్తామని, కోర్టు జడ్జిమెంట్ వచ్చిన వెంటనే ట్రాన్స్ఫర్లతో కూడిన ప్రమోషన్స్ ఇప్పిస్తామని అదేవిధంగా పండితుల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. 2003 డీఎస్సీ వాళ్లకు ఈనెల 31 లోపు పాత పెన్షన్ తీసుకొస్తామని, అన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేసే విధంగా హెల్త్ కార్డ్స్ ను తీసుకొస్తామని,ఉపాధ్యాయులకు 6 %జూం% ను 15 కు పెంచేవిధంగా , చైల్డ్ కేర్ లీవ్స్ ను సర్వీస్ మొత్తంలో తీసుకొనే విధంగా, పురుష ఉపాధ్యాయులకు కూడా వర్తించే విధంగా ,త్వరలో పిఆర్సి కమిషన్ వేయించి ఐ అర్ ఇప్పించే విధంగా, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించే విధంగా రాష్ట్ర సంఘం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి ఉపాధ్యాయుల సమస్యలను సాధించే విధంగా ప్రయత్నం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ చేవెళ్ల మండల శాఖ అధ్యక్షులు సత్యయ్య గౌడ్ గారు ప్రధాన కార్యదర్శి వినోద్ గారు జిల్లా బాధ్యులు కర్ణాకర్ రెడ్డి గారు సోం భూపాల్ రెడ్డి గారు ,సోదర సాంఘ బాధ్యులు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## రుద్రాక్షపల్లిలో పర్యటించిన మానవతారాయ్..



తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా పాలన న్యూస్ ):సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లిలో గడపగడపకు తన పాదయాత్రను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ శుక్రవారం ప్రారంభించారు. నంద్యాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రుద్రాక్షపల్లిలో గడపగడపకు పర్యటించారు. కాంగ్రెస్ నాయకులు జడ్పిటిసి కంటెస్టెంట్ ధారావత్ పద్మశ్రీ రామారావు దంపతులను, ఒగ్గు భూపతిరెడ్డి,లి హలవత్ అర్జున్ లను అదేవిధంగా బానోత్ ధనలక్ష్మి పుల్లారావులి దంపతులను,తురక లక్ష్మిలను మర్యాదపూర్వకంగా మానవతారాయ్ కలిశారు. మెయిన్ రోడ్ లో ఉన్న ఇళ్ళల్లో గడప గడపకు పర్యటించారు.కాంగ్రెస్ మేనిఫెస్టోను రుద్రాక్ష పల్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఐ కృష్ణ,పసల ఏడుకొండలు,కొమ్మేపల్లి బాజీ, కొమ్మేపల్లి యాకూబ్, కొమ్మేపల్లి యూసఫ్ పటాన్, కొమ్మేపల్లి గుర్రాల దేవ ప్రియుడు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఎమ్మార్వో లేక సర్టిఫికెట్ల జారీలో ప్రజలు ఇక్కట్లు

**కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి**



మేడిపల్లి, ఆగస్టు11 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్లో ఎమ్మార్వో లేక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకానికి అప్లై చేసే గడువు తేదీ ముగియడంతో కుల సర్టిఫికెట్ల జారీలో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురివుతున్నారని కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్ మండల కార్యాలయం వద్ద మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన లక్ష్మారెడ్డి మండల కార్యాలయాన్ని సందర్శించారు. కుల ధ్రువపత్రాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు, నోటరీ స్థలాలకు పట్టాలు కేటాయింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాగిడి లక్ష్మారెడ్డి వివరించారు. త్వరితగతిన ప్రజలకు న్యాయం చేయాలని ఎన్నికల ముందు ఈ ప్రవేశపెట్టిన పథకాలు చాలీచాలని రోజులు గడువు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 30 రోజులు గడువునైనా పెంచాలని రాగిడి లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలోమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాల్మన్ బాబు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయిబాబా, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, శ్రావణ్ కుమార్, గొల్లూరి ప్రభాకర్, గ్యర కిరణ్, అమీర్, బన్నీ గౌడ్, పవన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల కాపరుల జీవితాల్లో వెలుగులు



చేవెళ్ల ఆగస్టు 11,(ప్రజాపాలన): చేవెళ్ళ మండలం రేగడి ఘనపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన లిరెండో విడత గొర్రెల పంపిణి గొర్రెల ఆరు యూనిట్లను శుక్రవారం ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గొల్ల కురుమల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గొప్ప కార్యక్రమమే గొర్రెల పంపిణీ పథకం అన్నారు. తెలంగాణ సబ్బండ కులాల జీవనంలో గుణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో గొల్ల కురుపులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక స్థానాన్ని కల్పించారని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ చేసిన చేసిన అభివృద్ధిని గమనిస్తూ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. అదేవిధంగా చేవెళ్లలో తాను కూడా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హైట్రిక్ సాధించి చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు సేవలు అందించేందుకు ముందు ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో కురుమల కురుమల భవన నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమర్ అబ్బాస్ ను ఆశీర్వదించిన వివిధ పార్టీల నాయకులు..




తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన షేక్. బాజీ, నసీమా దంపతుల కుమారుడు ఉమర్ అబ్బాస్ హాఖీకా వేడుక కార్యక్రమం శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల నాయకులు హాజరై దీవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, వైరా ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, బీసీ సంఘం నాయకులు రావుల గోపిగౌడ్, గుండ్ల నాగయ్య, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నారపోగు ప్రసాదు, షేక్. మెహరాజ్, షేక్. మైమూద్ పాషా, పాల్గొన్నారు.

## అక్రమ పద్ధతిలో దత్తతకు పాల్పడితే అది నేరం అవుతుంది: అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



ఇబ్రహింపట్నం ఆగస్టు 11 ప్రజాపాలన ప్రతినిది: ఎడవల్లి శాంతి కిరణ్ మరియు మాద్దిశెట్టి ప్రవీణ్ వారి చెల్లి నుండి రేవు ఆర్య ఆదిత్య అను అబ్బాయిని తీసుకోవడం జరిగినది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ దత్తత తల్లి తండ్రులకు బంధుత్వ దత్తత సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అందరూ చట్టబద్ధమైన దత్తతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అక్రమ పద్ధతిలో దత్తతకు పాల్పడితే అది నేరం అవుతుందని, అలా తీసుకున్న దత్తత చెల్లుబాటు కాదని, అలా తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఎవరైనా పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలంటే జిల్లాలోని బాలల పరిరక్షణ విభాగాన్ని సంప్రదించవలసిందిగా తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజ రమణ బంధుత్వ దత్తత గురించి వివరిస్తూ రక్త సంబంధీకులు, తల్లి తండ్రుల అనుమతితో దత్తత తీసుకునే వెసులుబాటును బంధుత్వ దత్తత అంటారని తెలిపారు. రక్తసంబంధీకులు అనగా అన్నా చెల్లెళ్లు, అక్క చెల్లెళ్లు, మేనమామ, మేనత్త పిల్లలను దత్తత తీసుకోవచ్చని ఇందుకుగాను పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది గృహాన్ని సందర్శించి గృహ నివేదిక తయారు చేసి జిల్లా సంక్షేమ శాఖ అధికారి అనుమతితో దరఖాస్తు పరిశీలించిన పిదప రాష్ట్ర దత్తత విభాగానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. అక్కడి నుండి కేంద్ర దత్తత విభాగానికి అనుమతి కోసం దరఖాస్తును పంపించడం జరుగుతుందని, కేంద్ర దత్తత విభాగం వారు పరిశీలించి దరఖాస్తుదారునికి అనుమతి పత్రం పంపించడం జరుగుతుందని అన్నారు. ఆ అనుమతి పత్రంతో జిల్లా కలెక్టర్ గారు దత్తత ఆర్డర్/ సర్టిఫికెట్ ను దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనితో వారు జనన ధ్రువీకరణ పత్రం పొందడం జరుగుతుంది. దానితో వారు సొంత తల్లిదండ్రులుగా భావించబడతారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మజ రమణ, దత్తత ఇచ్చిన తీసుకున్న తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆర్థికంగా ఎదగాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 11, ప్రజాపాలన :వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారికి ప్రభుత్వం అందిస్తున్న 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి వెనుకబడిన తరగతుల కులవృత్తుల 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 14 రకాల కులవృత్తులు చేసుకునే జీవించే వెనుకబడిన తరగతులకు చెందిన వారికి 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లాలో 2 వేల 668 మంది అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయగా ప్రస్తుతం మొదటి విడతగా నియోజకవర్గానికి 300 మంది లబ్దిదారుల చొప్పున జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో 900 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని, మిగిలిన వారికి విడతల వారిగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక సహాయం పొందిన లబ్దిదారులు తాము చేస్తున్న కులవృత్తులను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి వారి ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ఇందులో భాగంగా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకం ద్వారా వెనుకబడిన తరగతుల కులవృత్తులను ప్రోత్సహిస్తూ వృత్తిదారులకు ఆర్థికంగా చేయూత అందించడం జరుగుతుందని, అర్హత గల మైనార్టీలకు అందించేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా వేల రూపాయల రుణాలను మాఫీ చేయడం రేషన్కార్డు కలిగిన ప్రతి కుటుంబంలో ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ప్రతి నెల బియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్, మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ కమీషనర్లు మారుతి ప్రసాద్, రమేష్, మున్సిపల్ చైర్మన్లు పెంట రాజయ్య, ఈసంపల్లి ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహింపట్నం ఆగస్టు తేదీ 11 ప్రజాపాలన ప్రతినిది :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో చైతన్య టెక్నో స్కూల్ ఆదిభట్ల క్యాంపస్ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్, ఈ కార్యక్రమానికి విచ్చేసిన మర్రి నిరంజన్ రెడ్డి నీ చైతన్య టెక్నో స్కూల్ అధ్యాపక బృందం ఘనంగా సన్మానించార, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత సతీష్ ,బి ఆర్ ఎస్ నాయకులు కోరే జంగయ్య, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, నవీన్ రెడ్డి,మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఎ ఎన్ ఎం లను రెగ్యులర్ చేయాలి

**సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్**



మంచిర్యాల టౌన్, ఆగష్టు 11, ప్రజాపాలన: కాంట్రాక్టు ఎ ఎన్ ఎం లను రెగ్యులర్ చేయాలని సీ ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్ అన్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీ ఐ టీ యు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎం లు వారి సేవలు చాలా ముఖ్యమైనవి కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించారు కానీ ప్రభుత్వం వారిని గుర్తుంచకాపోవడం అన్యాయం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిన వివిధ రకాల ఏఎన్ఎం లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్ ను ఎందుకు ఇచ్చిందని ప్రశ్నించారు. వెంటనే నోటిఫికేషన్ రద్దు చేసి అందరిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆదిలక్ష్మి సరోజ సత్యవతి రజిత వినోద త్రివేణి రమ జ్యోతిర్మాయి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి స్థాయి వివరాలతో సిద్ధంగా ఉండాలి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 11, ప్రజాపాలన :స్వచ్ సర్వేక్షణ్ గ్రామీణ్-2023 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామాలలో చేపట్టిన కార్యక్రమాల పరిశీలించేందుకు కేంద్ర కమిటీ సభ్యులు జిల్లాకు రావడం జరిగిందని, గ్రామాలలోని క్షేత్ర స్థాయి సిబ్బంది వారి పరిధిలో చేపట్టిన కార్యక్రమాల పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. శుక్రవారం కేంద్ర కమిటీ సభ్యులు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ సర్వేక్షణ్ గ్రామీణ్-2023 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 310 గ్రామపంచాయతీలలో చేపట్టిన కార్యక్రమాలను కేంద్ర కమిటీ సభ్యులు పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ క్రమంలో శుక్రవారం భీమారం మండలంలోని పోలంపల్లి, ఖాజీపల్లి, బెల్లంపల్లి మండలంలోని బూదకలాన్, పెల్లి గ్రామపంచాయతీలను సందర్శించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రామాల క్షేత్రస్థాయి సిబ్బంది వారి కార్యాచరణను పూర్తి చేసుకుని అన్ని సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్రావు, బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి ఎ. ఫణిందర్, మండల పంచాయతీ అధికారులు, ఎస్.బి.ఎం., జిల్లా కో-ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద బీరవెల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



బోనకల్ ఆగస్టు 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద బీరవెల్లి గ్రామంలో శుక్రవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ చేతుల మీదుగా నట్టల నివారణ టాబ్లెట్స్,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా పశువైద్యాధికారి అన్వేష్ రైతు సోదరులు ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి యొక్క ముఖ్య లక్షణాలు వ్యాధి తీవ్రత గురించి రైతులకి వివరించి టీకాల యొక్క ఉపయోగం గురించి చెప్పటం జరిగినది. గ్రామంలో పశువులకు అందరూ వ్యాధి నిరోధ టీకాలు వేయించుకోవాల్సిందిగా కార్యక్రమం నిర్వహించిన పశు వైద్య సిబ్బంది లైవ్ స్టార్ అసిస్టెంట్ జి నాగేంద్ర కుమార్, శ్రీకాంత్, గోపాల్ మిత్రులు వాసు, నాగుల్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతల చెరువు నాగరాజు, శీలం వెంకన్న,పంది వెంకటేశ్వర్లు, ఎనమద్ది నాగేశ్వరావు, ఆళ్ల మోహన్ రావు, చట్టు వీరబాబు, పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం వెన్నెముక



చేవెళ్ల ఆగస్టు 11, (ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో గురువారం నాడు రాత్రి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం లిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షులు యాంజల వినోద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నీకోసం శ్రమిస్తే నీలోనే జీవిస్తావు ...జనం కోసం శ్రమిస్తే జనం గుండెల్లో జీవిస్తావు... అని నినాదాన్ని అంబేద్కర్ గారు నిరూపించారు అన్నారు చదువుదారాన్ని ఈ సమాజంలో ఆత్మగౌరవంతో బతకగలమని వారు అన్నారు ఈ ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్,యాదయ్య, రవీందర్,సునీల్ పవన్,పాల్గొన్నారుసందర్భంగా నూతన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముడిమ్యాల గ్రామ నూతన కమిటీఅధ్యక్షులు ఎర్ర వల్లి సునీల్ ఉపాధ్యక్షులు యంజాల మహేందర్ఉపాధ్యక్షులు ఎత్తుబారుపల్లి మహేందర్ప్రధాన కార్యదర్శి జొన్నాడ రమేష్సహాయ కార్యదర్శి జొన్నాడ దుర్గేష్ప్రచార కార్యదర్శి ఎత్తుబారుపల్లి మహేందర్మీడియా కార్యదర్శి ఎర్రవల్లి రాజుసంస్కృతి కార్యదర్శి యంజాల రామకృష్ణక్రీడల కార్యదర్శి యంజాల భాస్కర్గౌరవ సలహాదారులు యంజాల యాదయ్య, యంజాల రవీందర్ వార్డు సభ్యులు కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకున్నారు..

## ఆలేరు లో ఎన్.సి.సి. నా మట్టి నా దేశం ప్రతిజ్ఞ



యాదాద్రి భువనగిరి జిల్లా 11 ఆగష్టు ప్రజాపాలన: భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న 'నా మట్టి నా దేశం' లో భాగంగా శుక్రవారం నాడు ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి. ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు.ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్ ఆద్వర్యంలో ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత 'నా మట్టి నాదేశం' అనే ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ... మనకు జన్మనిచ్చిన నేల తల్లిని మరియు మనలను స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన 'మేరి మిట్టి మేరా దేశ్' అభియాన్ దేశవ్యాప్తంగా ఈ నెల తొమ్మిదవ తేదీ నుండి ఆగస్టు 30 వరకు జరుగుతుందని, దానిలో భాగంగా 9, 10 తేదీలలో అమరులైన జాతి వీరులకు వందన సమర్పణ, ప్రాణార్పణ చేసిన భద్రతా దళ సిబ్బందికి సంస్మరణ ఉంటుందన్నారు. పాఠశాల, కళాశాల ప్రాంగణాలలో సామూహిక ప్రతిజ్ఞ, గ్రామ కూడళ్ళల్లో మట్టి దీపాలతో ప్రతిజ్ఞ అదేవిధంగా వసుధ వందన్ కార్యక్రమంలో దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏళు పూర్తయిన సందర్భంగా దీర్ఘకాలం ఉండే 75 మొక్కలను అనువైన చోట నాటే కార్యక్రమం ఉంటుందన్నారు. అమృత కలశ యాత్ర ద్వారా దేశమంతా వివిధ ప్రాంతాల నుండి 7500 కలశాల్లో పవిత్ర మట్టిని సేకరించి, జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో అమృత వాటికను నిర్మించనున్నారని, అది ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కు గొప్ప చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి శేఖర్, రావి హరినాథ్ రెడ్డి, యోగేశ్వరరావు, నవీన్ కుమార్, సాంబశివ, పిడి మురళి, కాజా అలీ రవి మేరీ స్వరూప రాణి కవిత లక్ష్మమ్మ స్వర్ణలత వేణు మీరా సిఆర్పి తిరుపతి తో పాటు క్యాడెట్లు భాను హేమంత్ శ్రీజశ్విని తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్



ఇబ్రహింపట్నం ఆగస్టు తేదీ 11 ప్రజాపాలన ప్రతినిది: రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి తనిఖీలో భాగంగా శుక్రవారం కలెక్టర్ హరీష్ ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచి తనిఖీ చేశారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అనుకోని రీతిలో ప్రమాదాలు సంభవించిన సమయాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన అగ్నిమాపక సామగ్రి, ఇతర పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు సైదులు, బిఆర్ఎస్, బిజెపి, ఎమ్ఐఎమ్, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## పట్టుదలతో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు పట్టుకుంది



గొల్లపల్లి మండలం , ఇబ్రహింనగర్ గ్రామానికి చెందిన రాజేశ్వరి లచ్చన్నల కూతురు కల్యాణి. తన ప్రాథమిక విద్య గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసింది. చదువులో మేటి. అన్నికళల్లో అందెవేసిన చెయ్యి. అనుకున్నది సాధించి తనను,తన కుటుంబాన్ని ఉన్నత స్థానంలో ఉంచాలన్నది ఆమె కల. తనకి ఒక అన్నయ్య, ఒక చెల్లి. ఇంట్లో పెద్ద కూతురు అవడంతో తనకంటూ కొన్ని బాధ్యతలు. మధ్యతరగతి కుటుంబం కావడంతో ఆ బాధ్యతలకు ఎన్నో బరువులు.ఈ కాలంలో ఒక ఉద్యోగం సాధించడం ఎంతో కష్టంతో, ఎన్నో ఖర్చులతో కూడుకున్నది. ఆ పైన ఇంట్లో పెద్ద కూతురు కావడంతో పెళ్లి ప్రస్తావనలు ఎన్నో సార్లు వచ్చాయి.వాటన్నిటినీ అధిగమించి మనసును లగ్నం చేసి చదువు మీద ధ్యాస పెట్టడం చాలా కష్టం. కానీ తన కలకి తన కష్టం అడ్డం కాలేదు. తల్లి దండ్రులు కూతురు చదువుకి ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. డిగ్రీ జగిత్యాలలోని ఎన్ ఎస్ వి కాలేజీలో పూర్తి చేసి, పీజీనీ హైదరాబాద్ లోని కోటి విమెన్స్ కాలేజీ లో పూర్తి చేసింది. అప్పడి నుండే పోటీ పరీక్షలను అర్థం చేసుకోవడం మొదలు పెట్టింది.2018 లో పోలీస్ ఉద్యోగం కోసం ప్రయత్నించింది. కానీ సఫలం అవ్వలేక పోయింది. కోచింగ్ కోసం వెచ్చించే ఆర్థిక స్తోమత తనకి లేదు. తన సొంతంగానే చాలా కష్టపడింది. చాలా పరీక్షలకి హాజరయింది. కానీ ప్రతీ పరీక్షలో ఒకటి రెండు మార్కులతో ఉద్యోగం చేజారిపోయింది. పీజీ తర్వాత బీఇడి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పూర్తి చేసి C- టెట్ లో ఉత్తీర్ణురాలైంది. కొన్ని రోజులు కాంట్రాక్ట్ లెక్చరర్ పని చేసి ఇంట్లోకి డబ్బులు సమకూర్చింది.కొన్ని రోజులకు ఆ ఉద్యోగం మానేసి బ్యాంకింగ్ మరియూ ఎస్ఐ పరీక్షకి సాధన మొదలు పెటింది. అలా తన మొదటి ప్రయత్నంలోనే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఉద్యోగం సాధించింది . ఒక వైపు ఆ ఉద్యోగాన్ని చేస్తూనే ఎస్ఐ మెయిన్స్ కి కూడా ప్రిపేర్ అయింది. మొన్న విడుదల చేసిన ఎస్ఐ ఫలితాల్లో సివిల్ ఎస్ఐ గా ఎంపికైంది. అలా గ్రామంలోనే మొదటి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టబోతుంది, మా గ్రామంలో మొదటి మహిళా ప్రభుత్వ ఉద్యోగి. గ్రామస్థులంతా ఎంతో ఆనందంతో అభినందించారు. కుటుంబంలో వెలుగు ఛాయలు తొంగి చూసాయి.మరియూ ఈ మధ్యే విడుదల చేసిన ఎస్ బిఐ బ్యాంకింగ్ పరీక్ష ఫలితాల్లో క్లర్క్ గా మరో ఉద్యోగం తన చేతిలో పడింది . ఇలా మొత్తం మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో గ్రామంలో చదివే ఆడపిల్లలందరికీ అమే ఆదర్శంగా నిలబడింది.ఉద్యోగం ఎదైనా అందులో సంతృప్తి దొరకడం ముఖ్యం. అది సాధించేంత వరకూ కళ్యాణి తన పట్టు వదల్లేదు . ఎన్నో సంవత్సరాల నిరంతర సాధనే ఆమె సంతృప్తి కి, విజయానికి కారణం. విజయం సాధించినందుకు కాదు తను ఆదర్శం, ఆ విజయానికి ముందు ఎన్నో పరాజయాలను ఎదుర్కొని కూడా నిలబడి మళ్లీ ప్రయత్నించింది. మానసిక ధైర్యం ఇవ్వడంలో తన కుటుంబ సభ్యులు మరియూ స్నేహితులు ఎపుడూ వెనకడుగు వేయలేదు. తాను కూడా దేనికీ వెనుకడుగు వేయలేదు. అదే తనను ముందుకు నడిపింది. ముందుకు నడుపుతూనే ఉంటుంది.

## రెడ్డేం లక్ష్మారెడ్డికి కళాకారులు నివాళులు..



తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్, రంగస్థల కళాకారుడు రెడ్డెం లక్ష్మారెడ్డి శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రసమయ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు, గౌడ్ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్ హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం కళాకారులకు తీరని లోటు అన్నారు. రంగస్థల కళాకారుడుగా ఆయన రాముడు పాత్రలో జీవించారని ఆయన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో కళాకారులు సంఘసాని శ్రీనివాసరావు, కాంపల్లి రాము, లక్ష్మీనారాయణ, గొల్లమందల సురేష్ దేవా, బాలిన్ని నాగేశ్వరరావు, పులి అనంతరామయ్య ఉన్నారు.

## శంకరపట్నం తహశీల్దార్ గా జోగినపల్లి అనుపమ



శంకరపట్నం ఆగస్టు 11 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం నూతన తహశీల్ధార్ గా పెద్దపల్లి డి.ఏ.ఓ జోగినపల్లి అనుపమ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, గిర్ధవార్లు లక్ష్మారెడ్డి, అరుణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీలతలు ఎమ్మార్వో కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అతీంద్రియ శక్తులు కలిగిన ఓ యువతి కథే

### 'చిరో'



ప్రముఖ నిర్మాత ఎంఎన్ మంజూర్ రెండవ చిత్రానికి సిద్ధం అవుతున్నారు. విభిన్న కథా చిత్రాలను నిర్మించాలన్న ఆసక్తితో ఈయన ప్రస్తుతం మిలియన్ స్టూడియోస్ పతాకంపై సత్యరాజ్ కథానాయకుడిగా వెపన్ అనే వైవిధ్య భరితమైన కథా చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్రం నిర్మాణ దశలోనే పరిశ్రమ వర్గాల్లో మంచి అటెన్షన్‌కు గురిచేస్తోంది. చిత్రాన్ని సెప్టెంబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ చిత్ర నిర్మాత తదుపరి నిర్మిస్తున్న మరో చిత్రం చిరో. ఇంతకు ముందు పలు యాడ్ ఫిలిమ్స్ చేసిన వివేక్ రాజారామ్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా వెండితెరకు పరిచయమవుతున్నారు.

ఈ చిత్రం గురించి ఆయన మాట్లాడుతూ.. ఇది ఫాంటసీ నేపథ్యంలో సాగే వైవిధ్య భరిత కథా చిత్రంగా ఉంటుందన్నారు. ఈ చిత్ర కథలు చెప్పగానే నిర్మాతలు మంజూర్, అబ్దుల్ చాలా ఇంప్రెస్స్ అయ్యారన్నారు. ఇది ఒక్క జానర్లో సాగే కథాచిత్రంగా ఉండదని.. ప్రతి 20, 25 నిమిషాలకు జానర్ మారుతుందని ఆయన చెప్పారు.

అతీంద్రియ శక్తులు కలిగిన యువతి కథే

అతీంద్రియ శక్తులు కలిగిన ఓ యువతి ఇతివృత్తమే ఈ చిత్రం అన్నారు. ఇందులో కథానాయకిగా ప్రార్థనా చాబ్రియ నటించనున్నారని చెప్పారు. ఈమెది ఫాంటసీతో కూడిన ఫిక్షన్ కథా పాత్రగా ఉంటుందన్నారు. నటి ప్రార్థనా చాబ్రియను కలిసినప్పుడు ఆమె మాత్రమే ఈ పాత్రను చేయగలరని భావించారన్నారు. చిత్ర షూటింగ్‌ను సెప్టెంబర్ రెండో వారం నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కిషన్ సీవీ ఛాయాగ్రహణం అందించనున్న ఈ చిత్రం పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు దర్శకుడు వెల్లడించారు.

## రెండోసారి ప్రెగ్నెంట్ అయ్యా.. ఆ ఆనందం ఎంతోకాలం ఉండలేదు.. హీరోయిన్ ఎమోషనల్




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రాణీ ముఖర్జీ తన జీవితంలోని చేదు అనుభవాన్ని పంచుకుంది. కోవిడ్ సమయంలో కడుపులో బిడ్డను పోగొట్టుకున్నానని వెల్లడించింది.

మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ఇండియన్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమంలో ఆమె ఈ విషాదవార్తను బయటపెట్టింది. ఆమె మాట్లాడుతూ.. 'ఈ విషయాన్ని బయటకు చెప్పడం ఇదే మొదటిసారి. ఈ రోజుల్లో జీవితంలోని ప్రతి విషయాన్ని పబ్లిక్‌గా చెప్తుంటే సినిమా ప్రమోషన్స్‌కోసమేనని విమర్శలు చేస్తున్నారు. అందుకే నా సినిమా ప్రమోషన్స్ చేసేటప్పుడు నా వ్యక్తిగత విషయాల గురించి నేనెక్కువగా మాట్లాడను.

కోవిడ్‌తో ప్రపంచమే అల్లకల్లోలం అవుతున్నప్పుడు నా జీవితంలో కూడా పెను విషాదం చోటు చేసుకుంది. 2020లో నేను రెండోసారి ప్రెగ్నెంట్ అయ్యాను. దురదృష్టవశాత్తూ ఐదు నెలలకే బిడ్డను కోల్పోయాను. 2020 చివర్లో ఈ సంఘటన జరిగింది. ఈ విషయం ఎవరికీ తెలియదు. నా బిడ్డను కోల్పోయిన 10 రోజులకే నిర్మాత నిఖిల్ అద్వానీ నాకు ఫోన్ చేశాడు. డైరెక్టర్ చెప్పిన కథను నాకు వినిపించాడు. నాకు ఎలా స్పందించాలో అర్థం కాలేదు.

కానీ ఏదైనా తీవ్రమైన బాధలో ఉన్నప్పుడే దాని నుంచి బయటవేసేందుకు ఇలాంటి మంచి సినిమా ఆఫర్ వస్తుందేమో అనిపించింది. మొదట మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే కథ విన్నప్పుడు అంత నమ్మకం కుదరలేదు. నార్వేలాంటి దేశంలో ఒక భారతీయ కుటుంబం ఇన్ని ఇబ్బందులు పడుతుందా? అనిపించింది' అని చెప్పుకొచ్చింది. కాగా మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే చిత్రం అనురూమ్, సాగరిక భట్టాచార్య దంపుతల నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

## 'పోర్ తొళిల్' మూవీ రివ్యూ




థ్రిల్లర్ సినిమాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. కరెక్ట్‌గా తీయాలే గానీ అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంటుంది. అలా కొన్నాళ్ల ముందు తమిళంలో విడుదలైన 'పోర్ తొళిల్' సినిమా అక్కడ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు ఓటీటీలో వచ్చేసింది. సోనీ లివ్‌లో తెలుగులోనూ అందుబాటులో ఉంది. మర్డర్ మిస్టరీ స్టోరీకి తోడు సస్పెన్స్, థ్రిల్ ఎలిమెంట్స్‌తో తీసిన ఈ సినిమా ఎలా ఉంది? ఏంటనేది రివ్యూలో చూద్దాం.

కథేంటి?

క్రైమ్ బ్రాంచ్‌లో ఎస్పీ లోకనాథన్ (శరత్ కుమార్) స్ట్రిక్ట్ ఆఫీసర్. ఇతడి దగ్గర డీఎస్పీ ట్రైనీగా పనిచేసేందుకు ప్రకాశ్(అశోక్ సెల్వన్) వస్తాడు. టెక్నికల్ అసిస్టెంట్ వీణ(నిఖిలా విమల్) కూడా ఉంటుంది. తిరుచ్చిలో జరిగిన ఓ మర్డర్ కేసు విచారణ బాధ్యత ఈ ముగ్గురికి అప్పగిస్తారు. దీన?్ని దర్యాప్తు చేస్తున్న క్రమంలో వరుస హత్యలు జరుగుతుంటాయి. చివరకు లోకనాథన్, ప్రకాశ్, వీణ... హంతకుడిని పట్టుకున్నారా? వాళ్లకు ఎదురైన పరిస్థితులు ఏంటి? చివరకు ఏం జరిగిందనేదే 'పోర్ తొళిల్' స్టోరీ.

ఎలా ఉందంటే?

థ్రిల్లర్ సినిమా ఏదైనా సరే దాదాపుగా రెండే అంశాలు ఉంటాయి. ఎవరు చేస్తున్నారు? ఎందుకు చేస్తున్నారు? వీటిలో ఏదో ఓ పాయింట్ ఆధారంగానే దాదాపు అన్ని మూవీస్ తీస్తుంటారు. 'పోర్ తొళిల్'కి కూడా అదే ఫార్ములా ఉపయోగించారు. అయితే మిగతా వాటికి దీనికి తేడా ఏంటంటే థ్రిల్. మూవీ చూస్తున్నంతసేపు మనకు అన్నీ తెలుసని అనుకుంటాం. కానీ ఏదో ఓ కొత్త ట్విస్ట్ మనల్ని ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. ఈ సినిమాలో మ్యాజిక్ అదే.

ఫస్టాప్ విషయానికొస్తే.. రాత్రిపూట గస్తీ కాస్తున్న పోలీసులకు ఓ చోట యువతి శవం కనిపిస్తుంది. అలా ఫస్ట్ సీన్‌తోనే దర్శకుడు నేరుగా పాయింట్?లోకి తీసుకెళ్లిపోయాడు. అనంతరం ఎస్పీ లోకనాథన్, ట్రైనీ డీఎస్పీ ప్రకాశ్ పాత్రల పరిచయం. మనస్తత్వాలు డిఫరెంట్‌గా ఉండే ఈ ఇద్దరు కలిసి, ఓ మర్డర్ కేసు దర్యాప్తు చేయడం, ఈ క్రమంలోనే వీళ్లకు ఆధారాలు ఒక్కొక్కటిగా దొరకడం.. ఇలా స్టోరీ చకచకా పరుగెడుతూ ఉంటుంది. ఇంటర్వెల్ వరకు ఓ టెంపోలో సాగిన సినిమా.. సెకండాఫ్‌లో మాత్రం మంచి ట్విస్టులతో మరో రేంజుకి వెళ్లింది. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌ని మంచి థ్రిల్ ఇచ్చే సీన్స్‌తో ఎండ్ చేయడం బాగుంది.

ఓవైపు లోకనాథన్, ప్రకాశ్... మర్డర్ కేసు దర్యాప్తు చేస్తుండగానే వరుస హత్యలు జరుగుతుంటాయి. ఇక్కడ డైరెక్టర్ రాసుకున్న సీన్స్ అన్నీ కూడా సాధారణ ప్రేక్షకుడికి క్లియర్‌గా అర్థమయ్యేలా ఉంటాయి. ఫీల్డ్ ట్రైనింగ్, హత్య ఎలా జరిగిందో వివరించడం లాంటి సన్నివేశాలు చూస్తుంటే మనం అక్కడే ఉన్నామనే ఫీలింగ్ కలుగుతుంది. అదే సమయంలో ప్రకాశ్ అమాయకత్వంతో సింపుల్ కామెడీ మనల్ని నవ్విస్తుంది. సీన్స్ అన్నింటికీ క్లైమాక్స్‌కి లింక్ చేసిన విధానం బాగుంది. ఇదేదో క్రైమ్ థ్రిల్లర్ అని కాకుండా చివర్లో ఓ సందేశం ఇచ్చారు. అయితే అది చూసిన తర్వాత నిజంగానే మనుషులు ఆ ఒక్క విషయం వల్ల సైకో కిల్లర్స్‌లా మారతారా అనే డౌట్ వస్తుంది.

ఎవరెలా చేశారు?

ఈ సినిమాలో కనిపించే పాత్రలు చాలా తక్కువ. కాకపోతే ప్రతి ఒక్కరినీ దర్శకుడు బాగా వాడుకున్నాడు. ఎస్పీ లోకనాథన్‌గా శరత్ కుమార్, ట్రైనీ డీఎస్పీ ప్రకాశ్‌గా అశోక్ సెల?్వన్ సెటిల్డ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ప్రకాశ్ పాత్ర మొదట భయస్తుడిగా కనిపిస్తుంది. క్లైమాక్స్ వచ్చేసరికి మారిపోతుంది. వీణగా నిఖిల్ విమల్ బాగానే చేసింది. ఈ పాత్రకు పెద్దగా స్కోప్ లేదనుకుంటాం. కానీ మూవీ చివరకొచ్చేసరికి ఈమె పాత్రకు ఉన్న ప్రాధాన్యం అర్థమవుతుంది. కెన్నడీగా శరత్‌బాబు రోల్ అస్సలు ఊహించని విధంగా ఉంటుంది. మిగతా పాత్రలు చేసిన యాక్టర్స్ పర్వాలేదనిపించారు.

'పోర్ తొళిల్' సినిమా టెక్నికల్‌గా అద్భుతంగా ఉంది. రైటింగ్, సినిమాటోగ్రఫీ, మ్యూజిక్.. ఇలా ప్రతిఒక్కరూ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. రైటర్ ఆల్ఫ్రెడ్ ప్రకాశ్, దర్శకుడు విఘ్నేశ్ రాజాతో కలిసి మంచి థ్రిల్లర్‌ని ప్రేక్షకులకు అందించారు. హీరోహీరోయిన్లు ఉన్నారు కదా అని లవ్ ట్రాక్ లాంటి వాటి జోలికి పోకుండా దర్శకుడు మంచి పనిచేశాడు. క్లైమాక్స్‌లో సీక్వెల్ ఉంటుందనే హింట్ ఇచ్చారు. ఓవరాల్‌గా చెప్పుకుంటే ఈ వీకెండ్ ఏదైనా మంచి సినిమా చూద్దామనుకుంటే 'పోర్ తొళిల్' బెస్ట్ ఆప్షన్.

టైటిల్: పోర్ తొళిల్

నటీనటులు: శరత్ కుమార్, అశోక్ సెల్వన్, నిఖిలా విమల్, శరత్‌బాబు తదితరులు

నిర్మాతలు: సమీర్ నాయర్, దీపక్ సెహగల్, ముఖేష్ మెహతా, సీవీ శరత్, పూనమ్ మెహ్రా, సందీప్ మెహ్రా

దర్శకుడు: విఘ్నేశ్ రాజా

సంగీతం: జేక్స్ బెజోయ్

ఎడిటర్: శ్రీజిత్ సరంగ్

సినిమాటోగ్రఫీ: కాలైసెల్వన్ శివాజీ

విడుదల తేది: 2023 ఆగస్టు 11 (సోనీ లివ్)

## వరలక్ష్మి వెంటబడుతున్న తెలుగు డైరెక్టర్



తెలుగు సినీ పరిశ్రమలో పవర్‌ఫుల్ లేడీ విలన్ అనగానే అందరికీ గుర్తుకు వచ్చే పేరు 'రమ్యకృష్ణ'. నరసింహా, నీలాంబరి చిత్రాల్లో హీరోకు సమానంగా ఆమె నటించిన తీరు అందరినీ మెప్పిస్తుంది.

ఇప్పుడు జనరేషన్ మారింది. ఇప్పుడా ప్లేస్‌లోకి వరలక్ష్మి శరత్‌కుమార్ వచ్చేసిందని చాలామంది నెటిజన్లు కూడా కామెంట్లు చేస్తుంటారు. అంతలా ఆమె తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తుంది.

వరలక్ష్మికి తెలుగులో స్టార్ ఇమేజ్ అందించిన చిత్రం 'క్రాక్' . గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రవితేజ హీరోగా నటించిన ఈ చిత్రంలో జయమ్మగా ఆమెకు

## అడిగినా సాయం చేయలేదు.. సింధు మరణం తర్వాత కన్నీరు తెప్పించే ఘటన తెరపైకి




కోలీవుడ్‌లో కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో నటి సింధు మరణించింది. ఈ ఘటన అక్కడి పరిశ్రమలో పెద్ద చర్చనీయాంశమైంది. గత కొన్నేళ్లుగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో చికిత్స పొందుతూ..

వైద్య ఖర్చులకు డబ్బులేక, అంత పెద్ద ఇండస్ట్రీ నుంచి సాయం అందక ధీన స్థితిలో ప్రాణాలు వదిలిసేంది. ఈ వార్త తమిళనాట చాలా మందిని కలిచివేసింది.

గతంలో సాయం కోసం ఆమె బహిరంగంగానే చేయి చాచింది. అందుకు సంబంధించిన వీడియోలను పలువురు నెటిజన్లు ఇప్పుడు షేర్ చేస్తున్నారు. 2020లోనే మీడియా ముందు సింధు కన్నీరు పెట్టుకుంటూ ఇలా మాట్లాడింది. ' నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. చికిత్స చేస్తే జబ్బు నుంచి కోలుకుంటానని వైద్యులు తెలిపారు. కానీ అందుకు అవసరమైన డబ్బు లేదు. ఇప్పటికే నా భర్త మరణంతో కుటుంబం కష్టాల్లో ఉంది. అనారోగ్యంతో నేను కూడా చనిపోతే నా కుమార్తె అనాథ అవుతుంది. ఇండస్ట్రీలోని పెద్దలు ఎవరైన సాయం చేయాలి' అని ఆమె కోరింది.

గతంలో ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సింధు మరణం తర్వాత వైరల్ అవుతున్నాయి. సింధు లాంటి మంచి మనసున్న మహిళ ఇన్ని కష్టాలు పడాల్సి వచ్చిందంటూ నటి షకీలా కూడా తెలిపింది. కోవిడ్ వ్యాప్తి సమయంలో చాలామంది జీవితాలు అస్తవ్యస్తమై తినేందుకు అన్నం కూడా లేకుండా పలువురు రోడ్డున పడ్డారు. అలాంటి వారికి ఆహారం అందించడానికి సింధు చొరవ తీసుకుందని షకీలా గుర్తుచేసింది. కోవిడ్ సమయంలో ధాతల నుంచి సేకరించిన వాటితో ఎంతోమందికి సాయం చేసింది. ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిన సింధు చాలా కష్టాలు పడాల్సి వచ్చిందని, దేవుడు ఉన్నాడా..? అనే అనుమానం కూడా కలుగుతోందని షకీలా చెప్పింది.

సింధు మరణం తర్వాత తన స్నేహితులు మీడియా ముందు చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989